




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ








| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 321 | ది. 6-3-2026 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 321 | Date : 6-3-2026 | Friday | Pages : 8 | Rs.1/- |


# జనాభా భారం కాదు...భాగ్యం

## -శాసన సభలో 'పాపులేషన్ మేనేజ్మెంట్' ముసాయిదా పై ప్రకటన చేసిన సీఎం చంద్రబాబు

- సంతాన సాఫల్య రేట్ 2.1కి పెంచడానికి ప్రణాళికలు
- ప్రభుత్వాసుపత్రుల్లో ఫెర్టిలిటీ సెంటర్ల ఏర్పాటు
- మూడో సంతానానికి రూ.25 వేలు ప్రోత్సాహకం
- ఇద్దరికి మించి పిల్లల్ని కంటే ఉద్యోగులకు ప్రత్యేక సెలవులు
- రాష్ట్రమంతటా వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు, చైల్డ్ కేర్ సెంటర్లు, పింక్ టాయిలెట్స్
- ప్రతీ నెల నాలుగో శనివారం పాపులేషన్ కేర్ పై ప్రత్యేక కార్యక్రమం
- ఈ నెలాఖరు వరకు కొత్త పాలసీపై ప్రజాభిప్రాయ సేకరణ
- మాతృత్వ, శక్తి, క్షేమ, నైపుణ్యం, సంజీవని పేరుతో ఫైవ్ పిల్లర్స్
- జనాభా వృద్ధికి దేశంలోనే తొలిసారి రాష్ట్రంలో నూతన విధానం



**అమరావతి,మార్చి 5 (వార్తాప్రభ) :** మారుతున్న కాలానికి అనుగుణంగా జనాభా పెరుగుదల భారం కాదని, రాష్ట్రానికి భాగ్యం అవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఇన్నాళ్లూ ఫ్యామిలీ ప్లానింగ్‌కి ప్రాధాన్యత ఇచ్చామని, ఇకపై 'పాపులేషన్ కేర్' పై దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. దేశంలోనే తొలిసారి రాష్ట్రంలో పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ తీసుకువస్తున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. జనాభా నిర్వహణ పై డ్రాఫ్ట్ పాలసీపై శాసనసభలో గురువారం ముఖ్యమంత్రి ప్రకటన చేశారు. ఏపీలో ప్రస్తుతం టోటల్ ఫెర్టిలిటీ రేటు (టీఎఫ్ఆర్) 1.5గా ఉందని, దీనిని 2.1కి పెంచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. జపాన్, దక్షిణ కొరియా, ఇటలీ వంటి దేశాల్లో ఫెర్టిలిటీ రేట్ తగ్గుతోందని, భారతదేశంలోనూ, ముఖ్యంగా ఏపీలోనూ ఇలాంటి పరిస్థితే నెలకొందని సీఎం అన్నారు. 1992-93లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో టీఎఫ్ఆర్ 3.0గా ఉండేదని గుర్తు చేశారు. టీఎఫ్ఆర్ మరింత వేగంగా తగ్గితే వర్క్ ఫోర్స్ పడిపోతుందని... దీంతో ఆర్థిక వృద్ధి మందగిస్తుందని చెప్పారు. ప్రభుత్వం జోక్యం చేసుకోకపోతే మరింత నష్టం వాటిల్లుతుందనే ఆలోచనతో ఈ డ్రాఫ్ట్ పాలసీకి రూపకల్పన చేశామని వివరించారు. 2023 లెక్కల ప్రకారం రాష్ట్రంలో కేవలం ఏడాదికి 6.70 లక్షల జననాలు మాత్రమే ఉన్నాయన్నారు. ఇది ఇలాగే కొనసాగితే 2047 నాటికి రాష్ట్ర జనాభాలో 23 శాతం మంది వృద్ధులే ఉంటారని చెప్పారు. 'పాపులేషన్ మేనేజ్‌మెంట్' పాలసీ డాక్యుమెంట్ అందరికీ అందుబాటులో ఉండేలా ఆన్‌లైన్‌లో పెడుతున్నట్టు సీఎం ప్రకటించారు. దీనిపై రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గంలో నెల రోజుల పాటు ప్రజాప్రతినిధులు ప్రజల్లో ఈ అంశంపై చర్చ నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రతీ నెల నాలుగో శనివారం జనాభా నిర్వహణపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ నెలాఖరు నాటికి పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీకి తుది రూపు ఇచ్చి, ఏప్రిల్ 1 నుంచి అమలు చేస్తామన్నారు. ఏడాది తర్వాత ఫలితాలు పరిశీలించి పాలసీలో మార్పులు చేర్పులు చేస్తామని వెల్లడించారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ అనేది పాపులేషన్ మేనేజ్‌మెంట్‌తోనే సాధ్యం అవుతుందని స్పష్టం చేశారు. మాతృత్వ, శక్తి, క్షేమ, నైపుణ్యం, సంజీవని ఈ ఐదు పాపులేషన్ మేనేజ్‌మెంట్‌కు మూలస్తంభాలన్నారు.

**మహిళల వర్క్ ఫోర్స్ పెరిగితే జీఎస్డీపీ వృద్ధి..** ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'మహిళల వర్క్ ఫోర్స్ ప్రస్తుతం కేవలం 31 శాతం మాత్రమే ఉంది. ఇది 59 శాతాన్ని చేరుకుంటే రాష్ట్ర జీఎస్డీపీ 15 శాతం పెరుగుతుంది. గర్భధారణ నుంచి వృద్ధాప్యం వరకు ప్రతి జీవిత దశలోనూ ప్రభుత్వ మద్దతు ఉంటుంది. పిల్లలు లేక, ఫెర్టిలిటీ సమస్యతో బాధపడుతున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి మద్దతిస్తాం. మాతృత్వ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటు చేసి ప్రభుత్వాసుపత్రుల్లో ఐవీఎఫ్ సేవలు పీపీపీ విధానంలో అందిస్తాం. సిజేరియన్లు తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నాం. అలాగే, ప్రస్తుతం 8.8 శాతం ఉన్న టీనేజ్ గర్భధారణలను 3 శాతం లోపు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 50 మంది చిన్నారులు, మహిళలు ఒక ప్రాంతంలో ఉంటే చైల్డ్ కేర్ సెంటర్లు, పింక్ టాయిలెట్స్ ఏర్పాటు చేస్తాం. షి క్యాబ్‌లు అందుబాటులోకి తెస్తాం. విశాఖపట్నంలో రూ.172 కోట్లతో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నిర్మాణం చేపట్టాం. ఏ ప్రాంతంలో మహిళా ఉద్యోగులు పనిచేస్తారో అక్కడ కొత్తగా వర్కింగ్ ఉమెన్ హాస్టళ్ల ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. మూడో సంతానం, ఆపై జననాలకు 12 నెలల పేరెంటల్ లీవ్ - తండ్రులకు 2 నెలలు పెటర్నల్ లీవ్ ఇవ్వాలని ప్రతిపాదిస్తున్నాం. మూడో సంతానానికి 'పోషణ-శిక్షా-సురక్ష' ప్యాకేజ్ ఇస్తాం. మూడో సంతానానికి డెలివరీ సమయంలో రూ.25,000 ప్రోత్సాహకంగా ఇవ్వడంతో పాటు 5 సంవత్సరాల పాటు నెలకు పోషణ కింద రూ.1,000 సాయం, 18 ఏళ్ల వం-కు ఉచిత విద్య అందిస్తాం. త్వరలో 'తల్లి దండ్రుల సమాన బాధ్యత' పేరుతో కుటుంబ బాధ్యతలు పంచుకోవడంపై అవగాహన క్యాంపెయిన్ చేపడతాం. చైల్డ్ కేర్‌టేకర్లకు ప్రత్యేక శిక్షణ ఇస్తాం.' అన్నారు.

**2047 నాటికి రాష్ట్రంలో వృద్ధుల జనాభా 23 శాతం..** '2047 నాటికి రాష్ట్రంలో వృద్ధుల జనాభా 23 శాతం ఉంటుందని అంచనా వేస్తున్నాం. వృద్ధుల సంరక్షణకు ప్రతి జిల్లాలో ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేస్తాం. 175 కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాల్లో రెండు వారాలకు ఒకసారి ప్రత్యేక క్లినిక్ నిర్వహిస్తాం. సిల్వర్ స్కిల్స్ రిజిస్ట్రీ ద్వారా 50,000 రిటైర్డ్ ప్రొఫెషనల్స్‌ను మెంటారింగ్‌లో భాగం చేస్తాం. రిటైర్‌మెంట్‌కు ముందే ఉద్యోగులకు 15 రోజుల వెల్‌నెస్ లీవ్, రూ.50,000 ఆరోగ్య నిధి కింద అందిస్తాం. వైద్య సేవలు అందించేందుకు డిజిటల్ మౌలిక వసతులు అభివృద్ధి చేస్తాం. రాష్ట్ర ఆరోగ్య వ్యవస్థకు డిజిటల్ నెర్వ్ సిస్టమ్ ప్రాజెక్ట్ సంజీవని నిలుస్తుంది. ఇది కుప్పంలో విజయవంతమైంది. త్వరలో రాష్ట్రమంతా అమలు చేస్తాం. ఈ ఏడాది జూలై నాటికి 5.2 కోట్ల ప్రజలను 2,086 ఆరోగ్య కేంద్రాల ద్వారా డిజిటల్ గా సంజీవని ప్రాజెక్టుతో అనుసంధానిస్తాం. రాష్ట్రంలో 71 లక్షల హై-రిస్క్ కేసులు గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం.' అని ముఖ్యమంత్రి అన్నారు.

**సభ్యుల అభిప్రాయాలపై స్పందించిన సీఎం..** పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ ప్రకటనపై శాసనసభలో సభ్యులు వెల్లడించిన అభిప్రాయాలపై ముఖ్యమంత్రి

# గోదావరి పుష్కరాల కోసం తెలంగాణ కేబినెట్ సబ్ కమిటీ

- గోదావరి పుష్కరాల నిర్వహణపై 9 మందితో కూడిన కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు
- కమిటీ చైర్మన్‌గా మంత్రి శ్రీధర్ బాబు.. కన్వీనర్‌గా దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి
- 2027 జూలై 23 నుంచి ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలు
- ప్రధాన ఆలయాలు, ఘాట్ల వద్ద శాశ్వత ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ ఆదేశం
- కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు, ప్యాకేజీ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న ప్రభుత్వం



**హైదరాబాద్,మార్చి 5 (వార్తాప్రభ) :** తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా జరగనున్న గోదావరి పుష్కరాలకు (2027) ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు ప్రారంభించింది. 'దక్షిణ కుంభమేళా'గా పిలిచే ఈ మహా క్రతువు నిర్వహణ, ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది మంది సభ్యులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చైర్మన్‌గా వ్యవహరిస్తారు. కమిటీ సభ్యులుగా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పి.సుదర్శన్ రెడ్డిలను నియమించారు. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి ఈ కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. అవసరాన్ని బట్టి గోదావరి తీర ప్రాంతాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశాలకు పిలవనున్నారు. త్వరలోనే కమిటీ సమావేశమై సిఫార్సులను అందజేయనుంది. 2027 జూలై 23న గోదావరి పుష్కరాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈసారి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ కోరాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో సుమారు 560 కిలోమీటర్ల మేర గోదావరి ప్రవహిస్తుండటంతో దాదాపు 74 ఘాట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయి. ముఖ్యంగా బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలం ఆలయాల వద్ద రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో అక్కడ ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం సూచించారు. పుష్కరాల ఏర్పాట్లు తాత్కాలికంగా కాకుండా, శాశ్వత ప్రాతిపదికన ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఆలయాల అభివృద్ధి, పర్మనెంట్ పుష్కర ఘాట్లు, రోడ్లు, వసతి సముదాయాలు నిర్మించాలని ఆదేశించారు. రోజుకు రెండు లక్షల మంది భక్తులు వచ్చినా ఇబ్బంది లేకుండా ట్రాఫిక్, పార్కింగ్, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# కొత్త జిల్లాల ప్రాతిపదికన జడ్పీ ఎన్నికలు

- అభివృద్ధి కార్యక్రమాలకు చెట్లు, వృక్షాలను తొలగిస్తే తగిన ప్రత్యామ్నాయం
- మొక్కలకు జియో ట్యాగింగ్
- స్థానిక సంస్థల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం
- శాసనసభలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**అమరావతి, మార్చి 5 (వార్తాప్రభ) :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జడ్పీ ఎన్నికలను విభజించిన జిల్లాల ప్రాతిపదికన నిర్వహించే యోచనలో ప్రభుత్వం ఉంది. ఇందుకు అనుగుణంగా కసరత్తు జరుగుతోందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. పంచాయతీల పునర్విభజనపైనా న్యాయపరమైన అడ్డంకులు ఏవీ లేవని చెప్పారు. గురువారం శాసనసభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "స్థానిక సంస్థల స్వావలంబనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానిక సంస్థలను బలోపేతం చేసే చర్యలను తీసుకున్నాం. అలాగే రహదారుల విస్తరణ, ఇతర అభివృద్ధి కార్యక్రమాల కోసం చెట్లను తొలగించేటపుడు అక్కడ ఎలాంటి ప్రత్యామ్నాయం తీసుకురావాలనే దానిపై పరిశీలన జరుపుతున్నాం. పర్యావరణ ప్రేమికుడిగా ఈ విషయంలో అన్ని వైపులా ఆలోచించి పచ్చదనాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకుంటాం. కేవలం చర్యలు తీసుకోవడమే కాదు.. భవిష్యత్తులోనూ చెట్లను, వృక్షాలను సంరక్షించేలా బలమైన చట్టం తీసుకొచ్చేందుకు ఆలోచిస్తున్నాం. ఇది కఠినంగా అమలు చేస్తేనే పచ్చదనానికి భరోసా దొరుకుతుంది.

**నాటే ప్రతి మొక్కకు జియో ట్యాగ్..** అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలను నాటుతున్నారు తప్పితే.. వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవడం లేదని సభ్యులు నా దృష్టికి తీసుకొచ్చారు. పచ్చదనం సంరక్షణకు సభ్యుల నిశిత దృష్టిని అభినందిస్తున్నాను. అదే విధంగా ఇక మీదట అటవీ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేసేవాటికి, నాటే ప్రతి మొక్కకు జియో ట్యాగ్ వేసే ప్రక్రియ అమలు చేయాలని భావిస్తున్నాం. నర్సరీల దగ్గర నుంచే దీనికి ప్రత్యేక వ్యవస్థను అమలు చేసేలా ఓ ప్రత్యేక వ్యవస్థను తీసుకువస్తాం. బెంగళూరు నర్సరీల్లో అమలు చేస్తున్న అత్యాధునిక విధానాలను పరిశీలిస్తున్నాం. మొక్కలు నాటడమే కాదు.. వాటి సంరక్షణకు తగిన ప్రాధాన్యం ఇస్తాం. ఎర్ర చందనం అమ్మకం విషయంలో మెరుగైన ధరలను పరిశీలించేందుకు, గోదాముల్లో ఉన్న దుంగలను అమ్మకాలను చేసేందుకు ఓ ప్రత్యేక బృందాన్ని నియమించాం. వారు ఎప్పటికప్పుడు గ్లోబల్ ధరలకు అనుగుణంగా దుంగలకు వేలం నిర్వహిస్తూ ప్రభుత్వ ఖజానాకు మంచి ధరలు వచ్చేలా ప్రయత్నం చేస్తారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ద్వారా ప్రజలకు కల్పిస్తున్న సౌకర్యాలు, ఉద్యోగులకు ఇచ్చని నిష్పక్ష పాత పదోన్నతులు, అటవీ శాఖ ద్వారా చేపడుతున్న పనుల గురించి సభలో మాట్లాడి, ప్రజలను చైతన్యపరిచిన ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు కి, బండారు సత్యనారాయణ మూర్తి కి కృతజ్ఞతలు" అని చెప్పారు.

# రూ.6 వేల కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 200 సబ్ స్టేషన్ల నిర్మాణం

- విద్యుత్ సరఫరా ఇబ్బందులు లేకుండా చూడడమే ప్రభుత్వ లక్ష్యం
- కూటమిలో పరిశ్రమల రాకతో పెరుగుతోన్న విద్యుత్ వినియోగం
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**అమరావతి,మార్చి 5 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో విద్యుత్ లోడ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణానికి రూ.6 వేల కోట్లతో పనులు చేపట్టినట్లు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అదితి విజయలక్ష్మి గజపతిరాజు, కోళ్ల లలిత కుమారి, ముత్తుముల అశోక్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో విద్యుత్ లోడ్ అధికంగా ఉన్న ప్రాంతాల్లో 200 కు పైగా 33/11 కేవీ సబ్ స్టేషన్ల అవసరం ఉందని గుర్తించి, వాటి నిర్మాణానికి చర్యలు చేపట్టామని మంత్రి వెల్లడించారు. విజయనగరం జిల్లా వేణుగోపాలపురం సబ్ స్టేషన్ నిర్మాణ పనులు ప్రస్తుతం రీటెండరింగ్ దశలో ఉన్నాయని, 2027 మార్చి నాటికి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే విజయనగరం జిల్లాలో రూ.46 కోట్ల వ్యయంతో 220 కేవీ, 132 కేవీ లైన్ల పనులు పూర్తి అయ్యాయని, వాటిని త్వరలో చార్జ్ చేసేందుకు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. అదేవిధంగా వేణుగోపాలపురంలో రూ.77 కోట్లతో సబ్ స్టేషన్ పనులు కొనసాగుతున్నాయని మంత్రి గొట్టిపాటి సభకు వివరించారు. విజయనగరంలో కూడా విశాఖపట్నం తరహాలో అండర్ గ్రౌండ్ కేబులింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అదితి గజపతి రాజు కోరగా, ఆ వ్యవస్థ ఖర్చుతో కూడుకున్నదని మంత్రి గొట్టిపాటి తెలిపారు. నిధుల లభ్యత, అవసరాన్ని బట్టి ఆ అంశాన్ని పరిశీలిస్తామని స్పష్టం చేశారు. గిద్దలూరు నియోజకవర్గంలో 220 కేవీ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కోరగా, విద్యుత్ శాఖ ఫీజిబిలిటీ రిపోర్ట్ ఆధారంగా చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన పెరిగిందని, దీంతో రోజువారీ విద్యుత్ వినియోగం 263 మిలియన్ యూనిట్ల నుంచి 280 మిలియన్ యూనిట్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నామని తెలిపారు.

# ప్రకృతి వైపరీత్యాల్లో రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

- ఇన్‌పుట్ సబ్సిడీ హెక్టారుకు రూ.25 వేలకు పెంచిన ఘనత మా ప్రభుత్వానిదే
- పంటల భీమాలో గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది
- అరకు కాఫీ తోటల్లో 'కాఫీ బెర్రీ బోరర్' వ్యాధిపై తక్షణ చర్యలు...రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరు
- మండలిలో సభ్యుల ప్రశ్నలకు సమాధానమిచ్చిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి, మార్చి 5 (వార్తాప్రభ) :** ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ రూపంలో ప్రభుత్వం సహాయం అందిస్తుం దని చెప్పారు. రాష్ట్రంలో ఇటీవల సంభవించిన ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించడం,అరకులో కాఫీ తోటల నష్టంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం తీసుకున్న చర్యలను మంత్రి శాసన మండలిలో వివరించారు. నష్టపోయిన ప్రాంతాల్లో వ్యవసాయ శాఖ అధికారులు ఫీల్డ్ స్థాయిలో పంట నష్టాన్ని వారం రోజుల్లో అంచనా వేసి నివేదికలు సిద్ధం చేశారని, ఆ నివేదికల ఆధారంగా అర్హులైన రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందచేశామని మంత్రి పేర్కొన్నారు. రైతులకు అవసరమైన సహాయాన్ని త్వరితగతిన అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

**ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీపై ప్రభుత్వం చర్యలు..** రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ రూపంలో సహాయం అందిస్తున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. గతంలో 2014 వరకు పత్తి, వేరుశెనగ, వరి, చెరుకు పంటలకు హెక్టారుకు రూ.12,000 ఇన్‌పుట్ సబ్సిడీని అందించేసేవారని, 2014 లో తెదేపా ప్రభుత్వం ఏర్పడ్డాక సీఎం చంద్రబాబు రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ మొత్తాన్ని హెక్టారుకు రూ.17,000కు పెంచినట్లు వివరించారు. అయితే గత వైసీపీ పాలనలో ఆ మొత్తాన్ని తిరిగి రూ.12,000కు తగ్గించారని మంత్రి పేర్కొన్నారు. 2024 లో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక బుడమేరు వరదల సమయంలో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఆలోచించి హెక్టారుకు రూ.25,000 వరకు నష్టపరిహారం పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. బుడమేరు వరదల అనంతరం కేవలం వారం రోజుల్లోనే సర్వే పూర్తి చేసి సుమారు రూ.370 కోట్ల నష్టపరిహారాన్ని రైతులకు అందించామని చెప్పారు. రాష్ట్ర చరిత్రలో రైతులతో పాటు కౌలు రైతులకు కూడా నష్టపరిహారం అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని మంత్రి స్పష్టం చేశారు. ఇటీవల సంభవించిన తుఫాన్లకు సంబంధించి కూడా ప్రభుత్వం వెంటనే స్పందించి ఇప్పటికే రూ.25 కోట్లు, రూ.34 కోట్లు, రూ.310 కోట్ల వరకు రైతులకు నష్టపరిహారం చెల్లించిందని తెలిపారు. ఇటీవల వచ్చిన మొందా తుఫాన్‌కు సంబంధించిన నష్టాల సర్వే పూర్తయిందని, కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కూడా నష్టపరిహారం అందజేస్తుందని మంత్రి పేర్కొన్నారు.

**పంటల భీమా వ్యవస్థపై వివరణ..** పంటల భీమా విషయంలో గత ప్రభుత్వ విధానం వల్ల రైతులకు ఇబ్బందులు తలెత్తాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి పసల్ భీమా యోజనలో దేశంలోని అనేక రాష్ట్రాలు భాగస్వామ్యం అయినప్పటికీ, గత ప్రభుత్వం ఉచిత భీమా పేరుతో వేరే విధానాన్ని తీసుకువచ్చిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం స్వయంగా ఇన్సూరెన్స్ కంపెనీ ఏర్పాటు చేయాలని ప్రయత్నించిందని, కేంద్ర ప్రభుత్వం ఆ విధానం సాధ్యం కాదని సూచించిందని చెప్పారు. ఐదేళ్ల కాలంలో ఒక ఏడాది మాత్రమే రైతులకు భీమా అందించబడిందని, అనంతరం కేంద్రంతో కలిసినప్పటికీ వైసీపీ ప్రభుత్వం తన వాటాగా చెల్లించాల్సిన సుమారు రూ.2000 కోట్లను మూడు సంవత్సరాల పాటు చెల్లించకపోవడంతో పోర్టల్ కూడా తెరవలేకపోయిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.

# ఉద్యోగుల సంక్షేమమే మా లక్ష్యం

## -రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**అమరావతి,మార్చి 5 (వార్తాప్రభ) :** ఉద్యోగులతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, వారి సంక్షేమానికి కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ,చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఎలక్ట్రిసిటీ బీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్, డైరీని మంత్రి సవిత గురువారం రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమన్నారు. ప్రభుత్వ పథకాల అర్హులకు చేరవేయడంలో ఉద్యోగులదే ప్రధాన పాత్ర అని అన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగులను వేధిస్తే, కూటమి ప్రభుత్వం వారిని అక్కున చేర్చుకుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో జీతాల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. తమ ప్రభుత్వం రాగానే ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు అందేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఉద్యోగుల సమస్యలపై సీఎం చంద్రబాబుకు పూర్తి అవగాహన ఉందన్నారు. అనంతరం బీసీ ఎలక్ట్రిసిటీ ఉద్యోగ సంఘ నేతలు మంత్రి సవితను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ బీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వి.అనురాధ, వి.గుణవంతుడు, సురేశ్, సతీష్ సహా పలువురు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధి కోసం శక్తికి మించి పని చేశాం

## -ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ

● కొత్త పెన్షన్లు కోసం అప్లై చేసుకోమని ఎవరైనా చెబితే నమ్మొద్దు-ఎంపీడీవో రామకృష్ణ నాయక్ ● కోరం లేక ఆలస్యంగా ప్రారంభమైన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ● సర్వసభ్య సమావేశానికి ఆలస్యంగా హాజరైన పలు శాఖా అధికారులు ● అసలు సమావేశానికే హాజరుకాని అధికారుల పై ఎంపీపీ అసంతృప్తి ● గ్రామాలలో అధికార కార్యక్రమాలకు ఎలాంటి సమాచారం ఇవ్వడంలేదని ఎంపీపీ ఆగ్రహం








**జి.కొండూరు,మార్చి 5 (వార్తాప్రభ) :** ఎంపీటీసీలు, గ్రామ సర్పంచ్ ల సహకారంతో మండల అభివృద్ధి కోసం శక్తికి మించి పనిచేశామని ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ వెల్లడించారు. స్థానిక మండల ప్రజా పరిషత్తు కార్యాలయం సమావేశపు హాలులో ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ అధ్యక్షతన గురువారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సర్వసభ్య సమావేశానికి గైర్హాజర్ అయిన, ఆలస్యంగా హాజరైన అధికారులపై ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశానికి వారం రోజులు ముందుగానే సమాచారం అందిస్తున్నా మని అయినా కొంతమంది అధికారులు నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఎంపీపీ అంటే అధికారులకు రెస్పెక్ట్ లేదు :** ముఖ్యంగా జి.కొండూరు మండలంలో పనిచేసే అధికారులకు ఎంపీపీ అంటే రెస్పెక్ట్ ఏమాత్రం లేదని ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది జనవరి నూతన సంవత్సరం సందర్భంగా ఏ ఒక్క అధికారి కూడా తనను కలిసి విష్ చేయ లేదని అన్నారు. దీనిపై ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ అధికారులను వివరణ కోరారు. అయితే అధికారులు ఎవరూ కూడా నోరు మెదపలేదు. నన్ను గెలిపించిన నా ప్రజలకు నేనేమని సమాధానం చెప్పాలని ఆమె అధికారులను ప్రశ్నించారు. అధికార పార్టీ వారికి అనుకూలంగా నడుచుకోండి కాదనడం లేదు. అయితే స్థానిక ప్రజాప్రతినిధుల పట్ల నిర్లక్ష్యం తగదన్నారు. గ్రామాలలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి ఏ ఒక్క అధికారి కూడా ప్రోటోకాల్ పాటించడం లేదని అన్నారు. శిలాఫలకాలపై ప్రోటోకాల్ పాటించే అధికారులు, స్థానిక అధికారులను ఆ కార్యక్రమాలకు ఎందుకు పిలవడం లేదని ప్రశ్నించారు. అలాంటప్పుడు శిలాఫలకాలపై పేర్లు ఎందుకు రాస్తున్నారని, ఇలాంటి నీచ సంస్కృతికి స్వస్తి పలికి ఇకనైనా ప్రోటోకాల్ పాటిస్తే బాగుంటుందని ఎంపీపీ పేర్కొన్నారు. అనంతరం శాఖల వారీగా అధికారులతో రివ్యూ నిర్వహించారు. అయితే ఆర్ అండ్ బి, ఎన్ ఎస్ పి, అటవీ తదితర శాఖల అధికారులు సర్వసభ్య సమావేశానికి హాజరు కాలేదు.

**కోరం లేక ఆలస్యంగా ప్రారంభమైన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం:** కోరం లేక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఆలస్యంగా ప్రారంభమైంది. ఉదయం 10 గంటలకు ప్రారంభం కావాల్సిన సర్వసభ్య సమావేశం 12 గంటలకు కానీ ప్రారంభం కాలేదు.

**బుక్ కీపర్లకు డబ్బులు ఎందుకు ఇవ్వాలి:** అధికారుల రివ్యూ లో భాగంగా వెలుగు ఏపీఎం శ్రీనివాస్ మాట్లాడే క్రమంలో కోడూరు గ్రామ సర్పంచ్ ప్రసాద్ మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల కు రుణాలు ఇచ్చే సమయంలో బుక్ కీపర్లు సభ్యుల నుంచి రూ.500 లు వసూలు చేస్తున్నా రని ఆరోపించారు. బ్యాంకు నుంచి లోను తీసుకునేటప్పుడు బుక్ కీపర్లకు డబ్బులు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించారు. దీనిపై పోలీస్ స్టేషన్లో కేసు పెట్టేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. మండల సర్వసభ్య సమావేశంలో పంచాయితీ రాజ్, వ్యవసాయం, ఉద్యాన, హౌసింగ్, ఎడ్యుకేషన్, ఐసిడిఎస్, ఇరిగేషన్, ఉపాధి హామీ పథకం, వెలుగు, ఆర్డబ్ల్యూఎస్, వైద్య ఆరోగ్యశాఖ, వెటర్నరీ, ఆర్టీసీ, తదితర శాఖలకు సంబంధించి ఆయా శాఖ ఏఈ లు అధికారులతో ఎంపీపీ సమీక్ష జరిపారు. అయితే సమావేశానికి కొంతమంది ఎంపీటీసీలు, గ్రామ సర్పంచ్ లు గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిప్యూటీ ఎంపీడీవో ఏటుకూరి బసవ లింగేశ్వరరావు, ఇంచార్జ్ తహశీల్దార్ విజయ్ కుమార్, స్థానిక వైద్యాధికారి ప్రసన్న రాణి, జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి స్వరూప రాణి, మండల వ్యవసాయ అధికారి కె.సిహెచ్. సూరి బాబు, ఉద్యాన అధికారి వేణు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నవీన్ కుమార్, పంచాయతీరాజ్ శాఖ ఏఈ సాంబశివరావు, మండల విద్యాశాఖ అధికారి-1, మండల విద్యాశాఖ అధికారి- 2 లు బండి రాజు, ఎం. వీరాస్వామి, విద్యుత్ శాఖ ఏఈ షఫీ, హౌసింగ్ ఏఈ లక్ష్మీనారాయణ, ఐసిడిఎస్ జి.కొండూరు, విరగలేరు సెక్టార్ల సూపర్వైజర్లు డి జోజి కటాక్షం, ఐ.అన్నమ్మ, ఎంపిటిసి లు, పలు గ్రామ సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహా సంకల్పంతో అడుగులు వేస్తున్న ఎంపీడీవో చిన్న రాట్నాలు



**విస్సన్నపేట,మార్చి 5 (వార్తాప్రభ) :** సమాజంలో ఆర్థిక అసమానతల గీతను తుడిచివేసేది చదువు ఒకటేనని పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ప్రతి స్కూలు నుండి పదిమంది ట్రిబుల్ ఐటీ సాధించే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని ఎంపీడీవో చిన్న రాట్నాలు తమ లక్ష్యాలను తెలియజేశారు. సమిష్టిగా పరస్పర సహకారంతో మండలం లో అత్యధిక ట్రిబుల్ ఐటీ సీట్లను సాధించేందుకు కృషి చేద్దామన్నారు. కొండ పర్వ గిరిజన సంక్షేమగురుకుల బాలికల పాఠశాలను ఆయన ఇన్స్పెక్షన్ చేశారు. పదవ తరగతి విద్యార్థులకు మార్క్స్ స్కోర్ చేసే విధానాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్ ప్రిన్సిపాల్ ఎస్ వాణి తదితరులు పాల్గొన్నారు.

## సందు పవన్ అధ్వర్యంలో నిర్వహించిన జనసేన సభ్యత నమోదుకు హజరైన ఎంపి బాలశౌరి



**గుడివాడ,మార్చి 5 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గంలో సందు పవన్ అధ్వర్యంలో బుధవారం రాత్రి నిర్వహించిన జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపి వల్లభనేని బాలశౌరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ పురంలోని సందు పవన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జనసేన సభ్యత్వ కార్యక్రమాన్ని ఎంపి వల్లభనేని బాలశౌరి, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావులు పాల్గొని సభ్యత్వాలను సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, జిల్లా కార్యదర్శులు. కొదమల గంగాధర్, పేర్ని జగన్, నాయకులు పంచకర్ల అమర్, కోన కేశవ, సయ్యద్ నజీర్, వంగలపూడి రాము, శీతాల రామకృష్ణ, బురిడీ శాంతినాయుడు, బండారు నోబుల్నాయుడు, కందికొండ దుర్గ, మాకినీడు పెద్దకాపు, భాగి సుమంత్, శ్రీరామ్, దొరబాబు, సీతాల సుభాషిని, జడిమేను కనకదుర్గ, వడ్డే కోటేశ్వరమ్మ, షేక్ మస్తానీ తదితరులు పాల్గొన్నారు.

## 6గురు జూదరులు అరెస్టు - 1టౌన్ సిఐ శ్రీనివాస్



**గుడివాడ,మార్చి 5 (వార్తాప్రభ) :** 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏలూరు రోడ్ లోని బొమ్మరిల్లు థియేటర్ ఎదురురోడ్డులో ఒక ఇంట్లో పేకాట అడుతున్న 6గురును అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ 9360 నగదు అదుపులోకి తీసుకున్నట్లు గురువారం 1టౌన్ సిఐ కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బుధవారం అర్ధరాత్రి సమయంలో పేకాట ఆడుతున్నారనే నమ్మకమైన సమాచారం అందిన మేరకు తమ సిబ్బంది సహాయంతో పేకాట అడుతున్న ప్రదేశంపై ఆకస్మిక దాడి నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడి సందర్భంగా జూదం ఆడుతున్న 6 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి సుమారు రూ.9,360/ నగదు మరియు 52 పేక ముక్కలను స్వాధీనపరచుకునట్లు సిఐ శ్రీనివాస్ తెలిపారు.

## వైభవంగాశ్రీ కోదండ రామాలయం వార్షికోత్సవం



**ఇబ్రహీంపట్నం,మార్చి 5 (వార్తాప్రభ) :** కొండపల్లిలో గల ప్రఖ్యాత దేవాలయం శ్రీ కోదండ రామాలయం 17 వార్షికోత్సవ మహోత్సవాలు ఘనంగా జరిగారు. ఈ వేడుకలకు గురువారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య మరియు తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారికి పూలజల్లులతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీరాముని సన్నిధిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, వేదమంత్రాలతో ఆశీర్వచనాలు, ప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, అందరిపై ఆయన కటాక్షం ఎప్పుడూ ఉండాలని, ప్రజలు సంక్షేమం తో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్, కౌన్సిలర్ చనుమోలు నారాయణ, పార్టీ నాయకులు కర్మికొండ బాలాజీ, కో- ఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్ సుభాని, బాడిస నాగ రాజు, బాడిస కోటేశ్వరరావు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు అడవులు పెంచాలి

● ఘనంగా వన్యప్రాణుల దినోత్సవం



**కాకినాడ,మార్చి 5 (వార్తాప్రభ) :** ప్రపంచ వన్య ప్రాణుల దినోత్సవం సందర్భంగా కాకినాడ అర్బన్ పర్లోపేట కమ్యూనిటీ హాల్ లో ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఆంధ్రప్రదేశ్ ఔషధ, సుగంధ మొక్కల బోర్డు వారు ఆదేశాలు మేరకు ఇమ్మానుయేలు వాలంటరీ యూత్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ కాసారపు సింహాద్రి అధ్యక్షుడిగా అడవులు పెంపకం, వన్యప్రాణుల సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అడవులు లేకపోవడం వలన వన్యప్రాణులు అంతరించిపోతున్నాయని అన్నారు. రాబోయే కాలంలో వన్యప్రాణుల మనుగడ పూర్తిగా కనుమరుగయ్యే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. అడవులు అంతరించిపోవడం వలన మానవ మనుగడకు కూడా ముప్పు వాటిల్లుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అభిలాష స్కూల్ కరెస్పాండెంట్ షైనీ మాట్లాడుతూ వన్యప్రాణులు ప్రస్తుతం టీవీలో, సెల్ఫోన్లో చూసే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అడవులు అంతరించిపోవడం వలన విపరీతమైన కాలుష్యం పెరిగి కొన్ని రకాల పక్షులు, జంతువుల జాతులు అంతరించిపోయాయని అన్నారు. మనుషులకు ప్రాణవాయువు ఆక్సిజన్ కూడా దొరికే స్థితి లేదన్నారు. భవిష్యత్తుతరాల కొరకు మొక్కలు పెంచాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి ఇంటి దగ్గర, పాఠశాల ఆవరణలో మొక్కలను పెంచే బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పరిశుభ్రం చేసిన ప్రాంతాల్లో చెత్త వేస్తే క్రిమినల్ చర్యలు

● కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ హెచ్చరిక



**కాకినాడ,మార్చి 5 (వార్తాప్రభ) :** పరిశుభ్రంగా మార్చిన ప్రాంతాల్లో మళ్లీ చెత్త వేస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ హెచ్చరించారు. కాకినాడ సామర్లకోట రోడ్డులో ఇటీవల ప్రత్యేక డ్రైవ్ ద్వారా పరిశుభ్రం చేసిన ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పరిశుభ్రం చేసిన ప్రదేశాల్లో కొబ్బరి బొండాలు, ఇతర వ్యర్థాలు మళ్లీ వేయబడినట్టు గమనించి కమిషనర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సగిలి ఆదేశాల మేరకు ఈ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతిరోజూ కార్మికులు శ్రమిస్తున్నారని, అలాంటి కృషిని వృథా చేసేలా ప్రవర్తించే వారిని ఏమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా కాకినాడ ఇంద్రపాలెం నుండి గంగనాపల్లి సమీపం వరకు ఉన్న కెనాల్ రూట్కు ఇరువైపులా కొబ్బరి బొండాలు, బిల్డింగ్ నిర్మాణ వ్యర్థాలు, ఇతర చెత్త వేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు కొనసాగితే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కఠినంగా హెచ్చరించారు. అదేవిధంగా ప్రతాప్ నగర్ బ్రిడ్జి వద్ద కాలువపై పెరిగిన మొక్కలను తొలగించే పనులను కమిషనర్ స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. పరిశుభ్రత పరిరక్షణ కోసం అక్కడ ఒక వాచ్మెన్ను నియమించడంతో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పరిశుభ్రం చేసిన ప్రాంతాల్లో మళ్లీ చెత్త వేయడం అనేది ప్రజాస్వామ్య బాధ్యతను విస్మరించడం. నగరాన్ని శుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని కమిషనర్ పేర్కొన్నారు. నగర ప్రజలు సహకరించి ఆస్తిపన్ను, ఇతర పన్నులు సకాలంలో చెల్లించడమే కాకుండా, చెత్తను పారిశుద్ధ్య కార్మికులకు మాత్రమే అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంట అడిషనల్ కమిషనర్ కేటీ. సుధాకర్, ఎమ్హెచ్ఓ డాక్టర్ పృథ్వీ చరణ్, డీఈ లు మాచారావు, ప్రవీణ్ చంద్, ఈఈలు కనకారావు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్కు ఎంపికైన చంద్రగూడెం జెడ్పి పాఠశాల విద్యార్థిని తెనాలి భానుశ్రీ

● విద్యార్థిని తెనాలి భానుశ్రీ ని అభినందించిన ● పిఎసిఎస్ చైర్మన్ మోర్ల వెంకటరోశాలు



**మైలవరం,మార్చి 5 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండల పరిధిలోని చంద్రగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న తెనాలి భానుశ్రీ నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ఎంఎంఎస్)కు ఎంపికయ్యింది. ఈ సందర్భం గా పాఠశాలలో గురువారం అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.శివపార్వతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిభ గల ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల ఉన్నత విద్యను ప్రోత్సహించేందుకు ఈ స్కాలర్షిప్ను అందిస్తున్నదని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ప్రతి సంవత్సరం రూ.12,000 చొప్పున ఆర్థిక సహాయం అందుతుందని పేర్కొన్నారు. పట్టుదల, కృషి మరియు చక్కటి ప్రణాళిక ఉంటే విద్యార్థు లు ఎవరైనా ఇలాంటి విజయాలను సాధించవచ్చని ఆమె విద్యార్థులకు సూచించారు. అనంతరం భానుశ్రీ కి పుష్పగుచ్ఛం అందించి ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్. గాంధీ, టి.సుమిత్రాదేవి, బి.సూర్య, జి.రాజ్యలక్ష్మి, టి.రమాదేవి, జి.రామకృష్ణ, వి.హర్ష నందిని పాల్గొన్నారు.

**తెనాలి భానుశ్రీ ని అభినందించిన పిఎసిఎస్ చైర్మన్ మోర్ల వెంకటరోశాలు:** ఎన్ఎంఎంఎస్కు ఎంపికైన చంద్రగూడెం జెడ్పి పాఠశాల విద్యార్థిని తెనాలి భానుశ్రీ ని చంద్రగూడెం పిఏసిఎస్ చైర్మన్ మోర్ల వెంకట రోశాలు అభినందించారు. విద్యార్థిని భాను శ్రీ సాధించిన ఈ విషయం కన్న తల్లిదండ్రులకు, పాఠశాలకు గర్వకారణం అని అన్నారు.

## వైసీపీ నేతల విమర్శలు అనుభవరాహిత్యానికి నిదర్శనాలు

### -మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాలప్రసాద్



**నందిగామ ,మార్చి 5 (వార్తాప్రభ) :** కొత్త బిచ్చగాడు పొద్దెరగడు అన్నట్టుగా రాజకీయ ఓనమాలు తెలియని మద్దుకూరి సాయి నిత్యం ప్రజా జీవితంలో గడుపుతున్న ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)ని విమర్శించడం అతని అనుభవరాహిత్యానికి నిదర్శనమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు సంఘం నాయకులు, నందిగామ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాలా ప్రసాద్ విమర్శించారు. గురువారం జ్వాలా ప్రసాద్ విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల ఎంపీ కేశినేని శివనాథ్ పై వైసీపీ నేత మద్దుకూరి సాయి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. అటు విజయవాడ ట్రాఫిక్ కష్టాలను కడతేర్చే విధంగా ప్రణాళికలను సిద్ధం చేస్తూ ఇటు నందిగామ నియోజకవర్గ అభివృద్ధి కోసం వంద పడకల ఆసుపత్రి, ఆయుష్ ఆసుపత్రి, రైల్వే లైన్, కేంద్రీయ విశ్వవిద్యాలయం నిర్మాణం వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు శ్రీకారం చుడుతున్న కేశినేని శివనాద్ ను విమర్శించే ముందు ఒకసారి మీ గతం గుర్తుకు తెచ్చుకోవాలని జ్వాలా ప్రసాద్ విమర్శించారు. కోట్లాదిమంది హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డును కల్తీ చేసిన నాయకుల నీడలో గడుపుతున్న మద్దుకూరి నీకు ఇంతకన్నా మంచి ఆలోచనలు ఎలా వస్తాయని జ్వాల ఎద్దేవ చేశారు. నెమలి వేణుగోపాలస్వామి వారి కళ్యాణం మహోత్సవంలో జరిగిన ఒక చిన్న ప్రోటోకాల్ పొరపాటును తీసుకొని అనాగరికపు ఆలోచనలతో విమర్శించటం మీ వైసీపీ నాయకుల దిగజారుడుతనానికి నిదర్శనమని అమ్మినేని జ్వాలాప్రసాద్ ఘాటుగా స్పందించారు. రాష్ట్ర ప్రజలు వైసిపి పార్టీకి కనీస ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదన్న విషయాన్ని మద్దుకూరి తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని జ్వాలా ప్రసాద్ ఈ సందర్భంగా హితవు పలికారు. తెలిసి తెలియని మిడిమిడి జ్ఞానంతో మరొకమారు మా నాయకులను విమర్శిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అమ్మినని జ్వాలా ప్రసాద్ ఈ సందర్భంగా మద్దుకూరిని హెచ్చరించారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన 15 టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం



**నాగాయలంక/అవనిగడ్డ,మార్చి 5 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా నాగాయలంక లో సబ్బినేని మహేష్ కు చెందిన గోడౌన్ లో అక్రమంగా నిల్వ ఉంచిన 15 టన్నుల రేషన్ బియ్యాన్ని పిడిఎస్ అధికారులు పక్కా సమాచారంతో ఆకస్మిక దాడిచేసి చేసి స్వాధీనం చేసుకున్నారు. నల్ల మార్కెట్ కు అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉన్న 300 బస్తాల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పిడిఎస్ డీటీ ఖాసీం బాబు మీడియాకు తెలిపారు. అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని గ్రామ విఆర్ఓ, విఆర్ఏ పోలీసుల ,సమక్షంలో స్వాధీనం చేసుకుని సురక్షిత ప్రాంతానికి తరలించారు. గోడౌన్ యజమానితో పాటు గోడౌన్ లీజుకు తీసుకున్న వ్యక్తులపై విచారణ జరిపి 6ఏ కేసు నమోదు చేయనున్నట్లు పిడిఎస్ బిటి ఖాసీం బాబు తెలిపారు.

## కాచవరం పాఠశాలకు 20 వేల విలువైన బీరువా వితరణ




**ఇబ్రహీంపట్నం,మార్చి 5 (వార్తాప్రభ) :** మండల కాచవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కు బషీరున్నిసా బేగం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 20,000 రూపాయల విలువ గల బీరువాను వితరణ చేశారు. పాఠశాల ఉర్దూ ఉపాధ్యాయుడు మొహమ్మద్ ఇర్ఫాన్ పాషా విజ్ఞప్తితో అమెరికాలో నివసిస్తున్న దాత మొహమ్మద్ ఒమర్ సలీం బీరువాను బహుకరించారు. ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు హెచ్డబ్ల్యూ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు షేక్ జైరున్ టీచర్ ఆధ్వర్యంలో బషీరున్నిసా బేగం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ అమీర్ జానీ బీరువా ను పాఠశాలకు అందించారు. దీంతో పాఠశాల విద్యార్థులు వారికి ధన్యవాదాలు తెలిపారు.

# ఎంపీ,ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

- రోడ్ల మరమ్మతులకు కృషి చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన కంచల గ్రామస్తులు



**నందిగామ,మార్చి 5 (వార్తాప్రభ) :** విజయవాడ పార్లమెంటు సభ్యులు కేసినేని శివనాద్ (చిన్ని), స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య చిత్రపటాలకు మండల పరిధిలోని కంచల గ్రామస్తులు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వీరస్వామి నాయకత్వంలో గురువారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వీరస్వామి మాట్లాడుతూ జాతీయ రహదారి 65 నుండి కంచల గ్రామం వరకు రోడ్డు మరమ్మతుకు 30 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించినందుకు నాయకులకు గ్రామస్తులు తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కంచల గ్రామం నుండి ముప్పాళ్ళ వరకు రోడ్డు అభివృద్ధికై ఎన్ ఆర్ జి ఎస్ నిధులను మంజూరుకై కృషిచేసిన శాసనసభ్యురాలు సౌమ్యకు ఈ సందర్భంగా వీరస్వామి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రామరెడ్డి శ్రీనివాసరావు,కంచల పిఎసిఎస్ చైర్మన్ మాదల సురేష్ బాబు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు రామిరెడ్డి సుబ్బారావు, మందడపు వెంకటరావు, జె.శివరామకృష్ణ కంచల దేవస్థానం చైర్మన్ పి. వేణుగోపాలకృష్ణ , రామిరెడ్డి వీర రాఘవయ, జనసేన నాయకులు చనమల పురుషోత్తం, గ్రామ తెలుగు యువత నాయకులు రామిరెడ్డి వీర నాగేశ్వరావు, జూ. నరసింహారావు, తీ.చిన్న బ్రహ్మం,రామారావు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,మార్చి 5 (వార్తాప్రభ) :** ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి మూడు నెలలకు ఒకసారి తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా గురువారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. కలెక్టర్ వెంట కొత్తగూడెం తాసిల్దార్ పుల్లయ్య ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, డి ఎల్ ఎం టి సాయికృష్ణ, పొలిటికల్ పార్టీ నోముల రమేష్ బిజెపి, కాంగ్రెస్ పార్టీ, జయ శ్రీలక్ష్మి, హమ్ ఆప్ ది పార్టీ రాంబాబు, సిపిఎం పార్టీ ఎల్ బాలరాజు, ఏ సత్యనారాయణ ఎన్నికల సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకు తనిఖీ చేసిన ఎమ్ ఆర్ ఓ లక్ష్మీ కళ్యాణి



**విస్సన్నపేట,మార్చి 5 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కొండపర్వ గ్రామ పంచాయతీ పరిధిలోని పెట్రోల్ బంకును మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో నాణ్యత మరియు కొలతలను ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. డిటి నాగరాజు ఆర్ఐ సుజాత తదితరులు పాల్గొన్నారు

# కుంభమేళ తరహాలో గోదావరి పుష్కరాలు!!

- పుష్కర ఘాట్లకు మహర్దశ
- త్వరలోనే మాస్టర్ ప్లాన్ సిద్ధం
- పుష్కర ఏర్పాట్లపై క్షేత్రస్థాయి సమీక్ష
- మేయర్ మహంకాళి స్వామి





**పెద్దపల్లి/ గోదావరిఖని,మార్చి 5 (వార్తాప్రభ) :** రామగుండంలో గోదావరి పుష్కరాల ముందస్తు సన్నాహాలు వేగవంతమయ్యాయి. వచ్చే ఏడాది జూన్ 26 నుండి జూలై 7 వరకు జరగనున్న ఈ మహా క్రతువు కోసం సమగ్ర డీపీఆర్ రూపొందిస్తున్నట్లు మేయర్ మహంకాళి స్వామి ప్రకటించారు. మేయర్ నేతృత్వంలోని బృందం గురువారం గోదావరిఖని, మల్కాపూర్, సింగరేణి ఇన్ టేక్ వెల్, గోలివాడ, జనగామ ప్రాంతాల్లోని నదీ తీరాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి, ఘాట్ల నిర్మాణానికి అనువైన స్థలాలను పరిశీలించారు. లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆరు నెలల ముందే అన్ని వసతులు పూర్తి చేయడమే లక్ష్యమని మేయర్ తెలిపారు. ఇంజనీర్లు, కన్సల్టెన్సీ ప్రతినిధులతో కలిసి రూపురేఖలను సమీక్షించిన మేయర్, త్వరలోనే ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపి నిధులు మంజూరు చేయిస్తామని వెల్లడించారు. ఎస్.కె. కన్సల్టెన్సీ రూపొందించిన నమూనా మ్యాప్‌ను మున్సిపల్ కార్యాలయంలో క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం పనుల వేగంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ పర్యటనలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్యతో పాటు మున్సిపల్, నీటి పారుదల శాఖల ఉన్నతాధికారులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# ఇన్నర్ ఫీలింగ్!!

- రోడ్డు మాదే.. రూలు మాదే
- మేము ఇంతే....మారేది లేదు
- ఇక్కడ పార్కింగ్ కాదు, అరాచకం
- నిర్లక్ష్యానికి కేరాఫ్ అడ్రస్
- చదువుకున్న వారి చట్టవిరుద్ధ వేషాలు
- బ్యాంకులో లెక్కలు పక్కా.. రోడ్డుపై పార్కింగ్ చెక్కా
- వ్యవస్థకే సవాల్ విసురుతున్న రూల్స్ బ్రేకింగ్



**పెద్దపల్లి/ గోదావరిఖని,మార్చి 5 (వార్తాప్రభ) :** పేపర్లలో ఫోటోలతో సహా వార్తలు వస్తే మాకేంటి, టీవీల్లో స్క్రోలింగ్‌లు, కథనాలు వస్తే మాకేంటి.. మా పద్ధతి ఇంతే, మా ధీమా ఇంతే అన్న చందంగా ఉంది ఇక్కడి పరిస్థితి. చదువుకున్న వాళ్లం, బాధ్యతాయుతమైన బ్యాంకు ఉద్యోగులమని చెప్పుకునే మేమే రోడ్డును పార్కింగ్ స్థలంగా మార్చేస్తుంటే, ఇక సామాన్యులను అడిగే ధైర్యం ఎవరికి ఉంటుంది? ట్రాఫిక్ నిబంధనలు అనేవి కేవలం పుస్తకాల్లో రాసుకోవడానికే కానీ, పాటించడానికి కాదనేది మా బలమైన నమ్మకం. అధికార యంత్రాంగం వస్తుంది, చూస్తుంది, వెళ్ళిపోతుంది తప్ప.. మమ్మల్ని ప్రశ్నించే సాహసం చేయదని మాకు తెలుసు. అందుకే గురక పెట్టి నిద్రపోతున్న వ్యవస్థను చూసి నవ్వుకుంటూ, ప్రధాన రహదారిపైనే దర్జాగా మా ద్విచక్ర వాహనాలను బారులు తీరుస్తున్నాం. ఒకవేళ ఎవరైనా అడ్డమని అడిగితే, 'అక్కడే పెట్టండి' అని ఎదురు చెప్పే గడుసుతనం కూడా మాకుంది. సామాన్య పాదచారులు ఇబ్బంది పడితే మాకేం? వాహన చోదకులు నరకం చూస్తే మాకేం? మా సౌకర్యం ముఖ్యం, మా బండి మా కళ్లముందు ఉండటం ముఖ్యం. రోడ్డు మీద సగం స్థలాన్ని ఆక్రమించే హక్కు మాకు పుట్టుకతోనే వచ్చిందని భావిస్తున్నాం. ఈ నిర్లక్ష్యంపై ఎన్ని కథనాలు వచ్చినా, ఎన్ని విమర్శలు వెల్లువెత్తినా మా తీరు మారదు సరికదా, మరింత మొండిగా వ్యవహరిస్తాం. ఎందుకంటే శిక్షించే అధికారి లేడు, ప్రశ్నించే నాథుడు లేడు అన్న ధీమా మా నరనరాల్లో జీర్ణించుకుపోయింది. ఇది మా సామ్రాజ్యం, ఇక్కడ ట్రాఫిక్ రూల్స్ వర్తించవు అనే ఇన్నర్ ఫీలింగ్ కలిగి ఉన్నారేమో..... నిత్యం జరిగే ఈ నో పార్కింగ్ జోన్ లో పార్కింగ్ చూస్తుంటే ముమ్మాటికి ఇది నిజమేనేమో అని అనిపిస్తున్నది. వీరిలో మార్పు ఎప్పుడు వస్తుంది? అధికారులు శిక్ష ఎప్పుడు వేస్తారు? ఈ సమస్య ఎప్పుడు పరిష్కారం అవుతుంది? అని పట్టణంలోని వేలాది కళ్ళు ఎదురు చూస్తున్నాయి.

# సైన్సు మెరుగైన జీవితం కల్పిస్తుంది - రజతా గోరా



**విజయవాడ,మార్చి 5 (వార్తాప్రభ) :** నేటి ఆధునిక విద్యా విధానంలో విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకొని పరిశీలన, పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలని నేషనల్ స్టూడెంట్ కౌన్సిలర్ రజతా గోరా సూచించారు. ఫిబ్రవరి 28న జరిగిన జాతీయ సైన్సు దినోత్సవాన్ని పురస్కరించుకుని గోరా సైన్సు సెంటర్ నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతుల ప్రదాన కార్యక్రమం గురువారం విజయవాడలోని నాస్తిక కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రజతా గోరా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. సైన్సు మనిషి జీవన ప్రమాణాలను మెరుగుపరచే శక్తివంతమైన సాధనం అని ఆమె పేర్కొన్నారు. శాస్త్రీయ దృక్పథం కలిగిన సమాజమే అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఆమె అన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే ప్రశ్నించే స్వభావాన్ని అలవాటు చేసుకొని విషయాలను పరిశీలిస్తూ నేర్చుకుంటే భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగగలరని ఆమె పేర్కొన్నారు. గోరా సైన్సు సెంటర్ డైరెక్టర్ నియంత మాట్లాడుతూ విద్యార్థి సంఘాల ప్రతినిధులు విద్యార్థుల్లో సైన్సు, టెక్నాలజీపై అవగాహన పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. సమాజంలో ఇంకా కొనసాగుతున్న మూఢనమ్మకాలు విద్యార్థుల ప్రగతికి అడ్డంకిగా మారుతున్నాయని, వాటిని శాస్త్రీయ ఆలోచనతో ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు. సైన్సు పట్ల ఆసక్తి పెంచే కార్యక్రమాలను తరచూ నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా సైన్సు దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రజతా గోరా సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సకల పాల్గొన్నారు.

# సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ మిషన్



**భద్రాద్రి కొత్తగూడెం,మార్చి 5 (వార్తాప్రభ) :** సుజాతనగర్, మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థానిక ప్రజలకు వైద్య సేవలను అందిస్తుంది. నేడు సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ మిషన్ 100 లో భాగంగా ఆరు మల్టీ స్పెషాలిటీ విభాగాలలో నిర్వహిస్తామని వైద్యాధికారి డాక్టర్ రమేష్ ఒక ప్రకటన తెలిపారు. ఈ విభాగంలో జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్స్ ,పీడియాట్రిక్స్ ,ఆప్తల్మాలజీ ,గైనకాలజీ ,డెంటల్ వైద్యులు వారి సేవలను అందించనున్నారు. కాబట్టి మండల కార్పొరేషన్ ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు.

# ప్రతి ఒక్క విద్యార్థి ప్రకృతి వ్యవసాయం పట్ల అవగాహన పెంచుకోవాలి-ఐ సి ఆర్ పి విజయలక్ష్మి



**విస్సన్నపేట,మార్చి 5 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని చంద్రు పట్ల గ్రామం లో రైతు సాధికారక సంస్థ ప్రజా భాగస్వామ్యం ప్రకృతి వ్యవసాయ కార్యక్రమం లో భాగంగా నరసాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమని ఐ సి ఆర్ పి విజయలక్ష్మి ఏ గ్రేడ్ మోడల్స్ నిర్వహించారు. బాల్యం నుండి విద్యార్థులు ప్రకృతి వ్యవసాయం పట్ల అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని చెప్పారు.

# ఆర్ఎఫ్‌సీఎల్ సీఈఓగా సంజీవ్ గులాటి!!

- ఎరువుల రంగంలో సరికొత్త శకానికి నాంది
- అనుభవజ్ఞుడైన ఇంజనీర్ చేతుల్లోకి పగ్గాలు
- బలోపేతం దిశగా రామగుండం ఎరువుల కర్మాగారం



**పెద్దపల్లి/ ఆర్ఎఫ్‌సీఎల్,మార్చి 5 (వార్తాప్రభ) :** రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్) నూతన చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా సంజీవ్ గులాటి బాధ్యతలు స్వీకరించారు. ఈయన నియామకం 2026 మార్చి 03వ తేదీ నుండి అమలులోకి వచ్చినట్లు సంస్థ అధికారికంగా ప్రకటించింది. సంజీవ్ గులాటి గతంలో నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ లో సుమారు 35 సంవత్సరాల పాటు సుదీర్ఘమైన, విశిష్టమైన సేవలను అందించారు. మెకానికల్ ఇంజనీరింగ్‌లో అపారమైన నైపుణ్యం కలిగిన ఈయనకు ఎరువుల ప్లాంట్ల నిర్వహణ, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్‌లో విస్తృత అనుభవం ఉంది. ఆయన నాయకత్వంలో ఆర్ఎఫ్‌సీఎల్ సంస్థ తన కార్యకలాపాలలో మరింత మెరుగైన ఫలితాలను, నూతన ఆవిష్కరణలను సాధిస్తుందని యాజమాన్యం ధీమా వ్యక్తం చేసింది. ప్లాంట్ పనితీరును మెరుగుపరచడంలో అలాగే సంస్థ లక్ష్యాలను చేరుకోవడంలో ఆయన అనుభవం కీలక పాత్ర పోషించనుంది. ఈ కొత్త బాధ్యతతో రామగుండం ఎరువుల కర్మాగారం మరింత బలోపేతం కానుంది. ఆయన రాకతో సంస్థలో సరికొత్త జవజీవాలు వస్తాయని ఉద్యోగులు ఆశిస్తున్నారు. సమర్థవంతమైన నాయకత్వంతో ఆర్ఎఫ్‌సీఎల్ తన కార్యకలాపాలను మరింత వేగవంతం చేయనుంది.

# హనుమాన్ జంక్షన్ లో ఐసిడిఎస్ పర్యవేక్షణలో కళా భారతి జాత



**హనుమాన్ జంక్షన్,మార్చి 5 (వార్తాప్రభ) :** డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, గర్భస్త పిండ లింగ నిర్ధారణ,వరకట్నం వంటి దురాచారాలను సమూలంగా ప్రక్షాళన చేయాలని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కళా భారతి కల్చరల్ సొసైటీ బృందం గురువారం హనుమాన్ జంక్షన్ హనుమాన్ దేవాలయం వద్ద ప్రదర్శన నిర్వహించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ పర్యవేక్షణలో ఈ కళా భారతి జాతాను ఏర్పాటు చేశారు.అలాగే అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న వివిధ రకాల సేవలు వివరించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కే.శాంతి శిరీష, సుమిత్ర, సచివాలయ ఉద్యోగులు, అంగన్వాడీ టీచర్స్,హెల్త్ డిపార్ట్మెంట్,తల్లులు కళా భారతి కళాకారులు ఎం. ప్రశాంత్ కుమార్,ఎం. తిరుపతి బాలాజీ సభ్యులు పాటల ద్వారా హాస్యం ద్వారా తమ నటన ద్వారా చక్కగా అలంకరించారు.

# తిరువూరు ఎమ్మెల్యే కొలికిపూడి పై టిడిపి జిల్లా దళిత ఎస్సీ సెల్ నాయకుల ఆగ్రహం

- టిడిపి క్రమశిక్షణ పాటించని కొలికిపూడిపై పార్టీ అధిష్టానం వెంటనే చర్య తీసుకోవాలని డిమాండ్
- మాఫియా డాన్ కొలికిపూడి శ్రీనివాసరావుకు వైసిపి పార్టీ వత్తాసు పలుకుతుండటంపై ఎద్దేవా
- నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని వైసిపి జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్‌కు హితవు

**విజయవాడ పశ్చిమ,మార్చి 5 (వార్తాప్రభ) :** తిరువూరు ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు వ్యవహారశైలిపై ఎన్టీఆర్ జిల్లా టిడిపి దళిత ఎస్సీ సెల్ నాయకులు ఫైర్ అయ్యారు. పశ్చిమ నియోజకవర్గంలోని గణపతిరావు రోడ్డులో గల ఎంపీ కేశినేని శివనాథ్( చిన్ని) క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా టిడిపి ఎస్సీ సెల్ దళిత నాయకులైన సీనియర్ నాయకులు కామా దేవరాజు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు కొట్టేటి హనుమంతరావు , జిల్లా నాయకులు బర్రె శంకరరావు, ఏపీ మినిమం వేజెస్ అడ్వయిజరీ బోర్డు డైరెక్టర్ రెంటపల్లి శ్యామ్ తదితరులు మాట్లాడారు.ముందుగా తిరువూరు ఎమ్మెల్యే కోలికపూడి శ్రీనివాసరావు వ్యవహార తీరును తీవ్రంగా ఖండించిన టిడిపి ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ దళిత నాయకులు ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావుపై వెంటనే టీడిపి అధిష్టానం చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళిత ఎస్సీ వర్గాల పరువు తీసేలా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి వ్యవహరిస్తున్నాడంటూ మండిపడ్డారు. క్రమశిక్షణ గల టిడిపి పార్టీని తిరువూరు నియోజకవర్గంలో భ్రష్టు పట్టిస్తున్నాడని, సంస్కారం లేని నాయకుడిగా ఉన్న ఎమ్మెల్యే కొలికిపూడి పై టిడిపి అధిష్టానం వెంటనే చర్య తీసుకోవాలన్నారు. నెమలి వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రోటోకాల్ పేరుతో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వ్యవహరించిన తీరు సభ్య సమాజం సిగ్గుపడేలా ఉందన్నారు. విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని) ను ఎమ్మెల్యే కొలికిపూడి కనీసం మర్యాద లేకుండా అవమానించారన్నారు.ఎంపీ చేతిలోని పట్టు వస్త్రాలు లాక్కుని రౌడీలాగా ఎమ్మెల్యే వ్యవహరించాడని, టిడిపి క్రమశిక్షణను దృష్టిలో ఉంచుకొని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఆలయంలో ఉన్న స్వామివారి కల్యాణోత్సవం తిలకించేందుకు వచ్చిన భక్తులకు ఇబ్బంది లేకుండా చాలా మర్యాదగా వ్యవహరించారని తెలిపారు. ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు తాను చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు దళిత వాదాన్ని తెరపైకి తెస్తున్నారనీ, కొలికిపూడి శ్రీనివాసరావు ఎస్సీ అని చెప్పుకోవడానికి దళిత ఎస్సీలమైన మేమంతా కూడా సిగ్గుపడుతున్నామని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఒక వర్గానికి చెందిన పార్టీ కాదన్నారు. తెలుగుదేశం పార్టీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల అభ్యున్నతి కాంక్షించే పార్టీ అంటూ ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన నాటి నుంచి బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా పెద్ద పేట వేసింది టిడిపినే అని గుర్తు చేశారు.ఎక్కడో పుట్టి పెరిగిన కొలికిపూడి శ్రీనివాసరావుకు సైతం తిరువూరులో టికెట్టు ఇచ్చి ఎమ్మెల్యేని చేసింది టిడిపి పార్టీనే అన్నారు. ఇప్పుడు ఆ పార్టీ సిద్ధాంతాలని పాటించకుండా కొలికిపూడి శ్రీనివాసరావు వీధి రౌడీలా వ్యవహరిస్తున్నాడన్నారు. నెమలి దేవస్థానంలో జరిగిన ఘటనలో ఏం జరిగిందో రాష్ట్ర ప్రజలంతా చూశారన్నారు. వీధి రౌడీ లాగా ఎమ్మెల్యే కొలికపూడి వ్యవహరించిన తీరు ను ప్రతి ఒక్కరూ అసహ్యించుకుంటున్నారని చెప్పారు. టిడిపి రాష్ట్ర అధిష్టానం సైతం ఎమ్మెల్యే కొలికెపూడి శ్రీనివాస రావు తీరును తప్పు పట్టిందన్నారు. కానీ అవినీతి, అక్రమాల పార్టీ అయిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలికిపూడి శ్రీనివాసరావుకు మద్దతుగా మాట్లాడుతున్నారన్నారు. ఎన్టీఆర్ జిల్లా వైసిపి అధ్యక్షుడు దేవినేని అవినాష్ ఏమి తెలుసనని ఎంపీ కేశినేని చిన్ని గురించి మాట్లాడుతున్నాడో చెప్పాలన్నారు. మట్టి, పేకాట అంటే ఎమ్మెల్యే కొలికిపూడి చేసే దందాలు అని, అందుకే కొలికపూడి కి మట్టి, పేకాట గుర్తుకు వచ్చాయంటూ ఎద్దేవా చేశారు. మాఫియా డాన్ గా కొలికిపూడి శ్రీనివాసరావు తాను చేసే పేకాట, మట్టి వ్యాపారాలను అందరూ చేస్తారని అనుకుంటున్నాడన్నారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పార్లమెంటు సభ్యులుగా ఉన్న ఎంపీ కేశినేని చిన్ని పై కడుపులో దురుద్దేశంతో వ్యవహరిస్తున్నాడన్నారు. తన అక్రమ వ్యాపారాలకు, అక్రమ సంపాదనకు అడ్డుగా ఉన్నాడని ఎంపీ కేశినేని చిన్ని పై ఎమ్మెల్యే కొలికపూడి కక్ష పెంచుకున్నాడన్నారు. రాజకీయాల్లోకి రాకముందే సేవా తత్పరత కలిగిన వ్యక్తి కేశినేని శివనాద్ చిన్ని అని, అటువంటి వ్యక్తి రాజకీయాల్లోకి రావడం, విజయవాడ ఎంపీగా భారీ మెజారిటీతో గెలవడం ఎంతో శుభ పరిణామం అన్నారు. కానీ ఓర్వలేని కొలికపూడి శ్రీనివాస్ వంటి వాళ్ళు ఎంపీపై బురద జల్లాలని చూస్తున్నారన్నారు. ఎంపీ కేశినేని చిన్నిని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నాడన్నారు. మాఫియా డాన్ కొలికపూడి కి అవినీతికి కేరాఫ్ అడ్రస్ అయిన వైసీపీ నాయకులు సపోర్ట్ చేస్తున్నారన్నారు. రాజకీయం తెలిసి తెలియని దేవినేని అవినాష్ వంటి వాళ్ల ఎమ్మెల్యే కు వత్తాసు పలుకుతున్నారన్నారు. దేవినేని నెహ్రూ కుటుంబానికి రాజకీయ బిక్ష పెట్టిందే టిడిపి పార్టీ అని అవినాష్ గుర్తుంచుకోవాలని తెలిపారు. విజయవాడ నగరాభివృద్ధిపై దమ్ముంటే చర్చకు రావాలని దేవినేని అవినాష్ కు సవాల్ విసిరారు. ఇప్పటికైనా దేవినేని అవినాష్ నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. లేకపోతే రానున్న కాలంలో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. వారం రోజుల వ్యవధిలో టిడిపి అధిష్టానం తిరువూరు ఎమ్మెల్యే పై చర్య తీసుకోవాలని, లేనిపక్షంలో ఎస్సీ నాయకులుగా తామంతా రాష్ట్ర పార్టీ నాయకత్వాన్ని కలవాల్సి ఉంటుందన్నారు. ఇంకా ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ దాసరి జయరాజ్, విజయవాడ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మైలపల్లి రాజు, పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షులు పైడిమాల సుభాషిణి, విజయవాడ అర్బన్ ఎస్సీ మాజీ అధ్యక్షులు జి.వి.నరసింహారావు, 49వ డివిజన్ అధ్యక్షుడు బడుగు వెంకన్న , సెంట్రల్ నియోజకవర్గం బెజ్జం జైపాల్,35వ డివిజన్ జనరల్ సెక్రటరీ అరవపేరుమాళ్ల, టిడిపి నాయకులు కామ వెంకట నరసింహారావు, రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి మద్దాల రుక్మణి, ఇబ్రహీంపట్నం మండల ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ కాకి నాగరాజు, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు డొప్పల బుజ్జిబాబు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# పెళ్లి సంబరం.. సామాన్యుడికి భారం!!

## ఫంక్షన్ హాల్ కల్చర్‌తో కన్నీళ్లు

● లక్షల్లో ఖర్చు.. అప్పుల్లో మునక ● మధ్యతరగతి తల్లిదండ్రులకు తప్పని శుభ కష్టాలు ● నాడు పందిరి - నేడు పడగ ● వేల నుంచి లక్షలకు.. ఆకాశాన్నంటుతున్న అంచనాలు ● వసతులు ఇవ్వని సింగరేణి కమ్యూనిటీ హాళ్లు ● ఐదు రోజుల ముచ్చట.. ఒక రోజు గండం ● క్యాటరింగ్ నుంచి డెకరేషన్ వరకు.. అంతా అదనపు భారమే







**పెద్దపల్లి/ గోదావరిఖని,మార్చి 5 (వార్తాప్రభ) :** ప్రస్తుత సమాజంలో పెళ్లి వేడుకలు మధ్యతరగతి, పేద తల్లిదండ్రులకు ఒక తీరని శాపంగా మారాయి. ముఖ్యంగా ఫంక్షన్ హాల్ కల్చర్ పెరిగిపోయిన తర్వాత పెళ్లి అనేది ఒక పవిత్ర కార్యం కంటే ఎక్కువగా ఆడంబరాల ప్రదర్శనగా మారి ఆర్థిక భారానికి దారితీస్తోంది. ఒకప్పుడు ఇంటి ముంగిట పందిరి వేసి ఆత్మీయంగా చేసుకునే పెళ్లిళ్లు నేడు విలాసవంతమైన ఫంక్షన్ హాళ్లలోకి మారడంతో వేల రూపాయల్లో ముగియాల్సిన ఖర్చు కాస్తా లక్షల రూపాయలకు చేరుకుంది, దీనివల్ల వధూవరుల తల్లిదండ్రులు అప్పుల ఊబిలో కూరుకుపోతూ తలలు పట్టుకుంటున్నారు. కేవలం ఫంక్షన్ హాల్ అద్దె చెల్లిస్తే సరిపోదు అన్నట్లుగా, టెంట్ హౌస్ సామాన్లు, అదనపు డెకరేషన్ ఖర్చులు, వేలకు వేలు డిమాండ్ చేస్తున్న ఫొటో, వీడియో గ్రాఫర్లు, అలాగే రకరకాల వంటకాలతో కూడిన భారీ క్యాటరింగ్ బిల్లులు సామాన్యుల నడ్డి విరుస్తున్నాయి. ఐదు రోజుల పెళ్లి సంబరాలు కేవలం ఉన్నవారికే సాధ్యమని, లేని వారికి ఒక్క రోజు పెళ్లి చేయడం కూడా కొండంత భారంగా మారిందని మధ్యతరగతి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక సింగరేణి ప్రాంతంలో ఉన్న కమ్యూనిటీ హాళ్ల పరిస్థితి మరీ అధ్వానంగా ఉంది, అక్కడ కనీస వసతులు కంపెనీ అందివ్వకపోవడంతో లైటింగ్ నుండి కూర్చునే కుర్చీల వరకు ప్రతి వస్తువును బుక్ చేసుకున్న వారే స్వయంగా బయట నుండి తెచ్చుకోవాల్సి వస్తోంది. ఇలా అద్దె కట్టడంతో పాటు అదనపు సామాగ్రి కోసం మళ్ళీ బయట వేల రూపాయలు ఖర్చు చేయాల్సి రావడంతో సామాన్యులకు పెళ్లి అంటేనే భయం పుడుతోంది. మౌలిక సదుపాయాలు కల్పించని కమ్యూనిటీ హాళ్లు, విపరీతంగా పెరిగిన డెకరేషన్, ఇతర ఖర్చులు వెరసి పెళ్లిని ఒక ఖరీదైన వ్యవహారంగా మార్చేశాయి, ఫలితంగా ఆత్మీయుల మధ్య జరగాల్సిన శుభకార్యం కాస్తా ఆర్థిక సంక్షోభానికి వేదికగా మారుతోంది.

# ఆత్మ విశ్వాసంతోనే మహిళా సాధికారత

● శాప్ ఎండీ ఎస్. భరణి ● కెబిఎన్ కాలేజీలో ఘనంగా మహిళా దినోత్సవం









**విజయవాడపశ్చిమ,మార్చి 5 (వార్తాప్రభ) :** మహిళా సాధికారత అనేది కేవలం బయట నుంచి వచ్చే సహాయం కాదని, అది అంతరాత్మలో మొదలయ్యే ధైర్య మని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. భరణి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం కెబిఎన్ కాలేజీ యుజిసి ఉమెన్ స్టడీస్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భరణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ఆత్మవిశ్వాసమే మహిళా సాధికారతకు పునాదిగా నిలుస్తుందన్నారు. స్వీయ విశ్వాసంతో కలల్ని సాధించుకునేందుకు ప్రయత్నించాలని, ఇతరుల మాటల ప్రభావానికి గురై లక్ష్య సాధన విరమించుకోకూడదని విద్యార్థినులకు సూచించారు. అంతరాత్మ సంతోషమే అసలైన విజయని చెబుతూ తన విద్యార్థి దశ నుంచి ఎదర్కొన్న కష్టాలు, తనకు తానుగా ధైర్యం చెప్పుకుంటూ సివిల్ సర్వీసెస్ కు ఎంపికైన విధానాన్ని స్ఫూర్తిమంతంగా వివరించారు. ఇంట్లో ఉండి చదువు అనే మాట నుంచి బాలికలను పరిమితులు విధించడం ప్రారంభమవుతుందని, ఆ దశ నుంచే బాలికలు తమకంటూ ప్రాధాన్యత తామే ఇచ్చుకుంటూ, తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా ప్రకటించుకోవాలని, అప్పుడే తాము కన్న కలలు తీర్చుకునే మార్గం ఏర్పడుతుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ నిరాశ, నిస్పృహ ప్రతి జీవితంలోనూ సాధారణంగా ఉంటాయని, స్వీయ చైతన్యంతో వాటిని నియంత్రించుకుంటూ లక్ష్య సాధన కోసం శ్రమించాలన్నారు. హిందూ హై స్కూల్స్ కమిటీ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ తమ విద్యాసంస్థల్లో అధికభాగం మహిళలే నిర్వహిస్తున్నారన్నారు. మహిళా సాధికారత కోసం తమ సంస్థ చేస్తున్న కృషిని వివరించారు. ఫిజిక్స్ లెక్చరర్ పి. మౌనిక ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్పాట్ లైట్' కార్యక్రమంలో విద్యార్థినులు అడిగిన ప్రశ్నలకు భరణి ప్రేరణాత్మకమైన సమాధానాలు చెబుతూ విద్యార్థినులను ఉత్తేజ పరిచారు. మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందించారు. ఉమెన్ స్టడీస్ సెంటర్ కన్వీనర్ గౌతమీదేవి, జి.సీతారత్నం, వనమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# జీరో ప్రమాదాలే లక్ష్యం!!

● భద్రతతోనే ప్రగతి సాధ్యం ● అసురక్షిత పనులను అడ్డుకుంటాము ● భాష ఏదైనా లక్ష్యం ఒక్కటే ● సేఫ్టీ కల్చర్‌పై ప్రత్యేక దృష్టి ● ఎన్టీపీసీ ప్రాజెక్ట్ హెడ్ చందన్ కుమార్ సమంత






**పెద్దపల్లి/ ఎన్టీపీసీ,మార్చి 5 (వార్తాప్రభ) :** జీరో ప్రమాదాలే లక్ష్యంగా కంపెనీ మునుగోడు కోసం ప్రతి ఒక్కరూ అహర్నిశలు పాటుపడుతున్నట్లు ఎన్టీపీసీ ప్రాజెక్ట్ హెడ్ చందన్ కుమార్ సమంత తెలిపారు. నీ మేరకు గురువారం ఎన్టీపీసీలో 55వ జాతీయ భద్రతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రాజెక్టు హెడ్ సమంత మాట్లాడుతూ..భద్రతా పతాకాన్ని ఆవిష్కరించి, పని ప్రదేశాల్లో భద్రత పట్ల ప్రతి ఒక్కరూ నిబద్ధతతో ఉండాలని పిలుపునిచ్చారు. భద్రతను మెరుగుపరచడానికి ప్రజలను నిమగ్నం చేయడం, విద్యావంతులను చేయడం, సాధికారత కల్పించడం అనే ఈ ఏడాది నినాదానికి అనుగుణంగా ఉద్యోగులు, కార్మికులు, సిఐఎస్ఎఫ్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఏజీఎం (సేఫ్టీ) స్వాగతోపన్యాసం చేస్తూ ప్లాంట్ భద్రతా పనితీరును వివరించగా, సమంత సున్నా ప్రమాదాల లక్ష్యాన్ని చేరుకోవడానికి అసురక్షిత పనులను అడ్డుకునే అధికారం ప్రతి కార్మికుడికి ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తెలంగాణ జిఎం (ఓఎం) ముకుల్ రాయ్ ఇంగ్లీష్‌లో, రామగుండం జిఎం (ఓఎం) మనీష్ అగర్వాల్ హిందీలో అలాగే ఏజీఎం (ఆపరేషన్) కె. లింగయ్య తెలుగులో భద్రతా ప్రతిజ్ఞను చేయించారు. ఉన్నతాధికారులు అందరూ పాల్గొన్న ఈ కార్యక్రమంలో భద్రతా సందేశం క్షేత్రస్థాయిలోని ప్రతి కార్మికుడికి చేరాలని, నిరంతర అప్రమత్తతతోనే కార్యాలయాల్లో క్షేమంగా ఉండగలమని స్పష్టం చేశారు. చివరగా, ప్లాంట్‌లో పటిష్టమైన భద్రతా సంస్కృతిని కొనసాగిస్తున్న అన్ని విభాగాలను యాజమాన్యం అభినందించింది.

# రక్షక భటుడే భక్షకుడైతే...సామాన్యుల గతేంటి!!

● న్యాయవాదుల ఆత్మగౌరవం కోసం సమరం ● వన్ టౌన్ సీఐని సస్పెండ్ చేయాల్సిందే ● గోదావరిఖనిలో న్యాయవాదుల పట్ల పోలీసుల అమర్యాద ● ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ మౌనం వెనుక మర్మమేంటి? ● రామగుండంలో పోలీసు రాజ్యమా? ప్రజాస్వామ్యమా? ●మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్




**పెద్దపల్లి/ గోదావరిఖని,మార్చి 5 (వార్తాప్రభ) :** న్యాయవాదులను అవమానపరిచి, బెదిరింపులకు పాల్పడిన గోదావరిఖని వన్ టౌన్ సీఐని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కోరుకంటి చందర్ స్థానిక న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... న్యాయాన్ని కాపాడే న్యాయవాదులకే రక్షణ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. రామగుండంలో పోలీసు రాజ్యం నడుస్తోందని మండిపడ్డారు. గత 20 రోజులుగా న్యాయవాదులు నిరసన తెలుపుతున్నా స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ పట్టనట్లు వ్యవహరించడం దుర్మార్గమని, ఎమ్మెల్యే తక్షణమే బాధ్యత తీసుకుని సీఐతో క్షమాపణ చెప్పించి సస్పెండ్ చేయించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత పోలీసు యంత్రాంగం అలాగే పాలకులపై ఉందని, రామగుండం పోలీస్ కమిషనర్ ఈ విషయంలో స్పందించాలని కోరారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్, ప్రధాన కార్యదర్శి సిరిగ సంజయ్ కుమార్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, బీఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. న్యాయవాదులు మార్కపురి తిలక్, గూడెపు వెంకటేష్, ఎస్.రామకృష్ణ, అఖిల్ కుమార్, నిఖిల్ కుమార్ దీక్షలో కూర్చుని తమ ఆవేదనను చాటారు.

# ముఠా కార్మికులకు కూలిరేట్లను వెంటనే పెంచాలి

● ముఠా కార్మిక సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ




**విజయవాడ పశ్చిమ,మార్చి 5 (వార్తాప్రభ) :** ముఠా కార్మికులకు వెంటనే కూలి రేట్లు పెంచాలని వన్ టౌన్ పాతబస్తీలోని ముఠా కార్మికులు గురువారం నుండి సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఠా కార్మిక సంఘాల కార్యదర్శులు ఎం.సీతారాములు,సిహెచ్ శ్రీరామ్ మూర్తి,ఎం. బ్రహ్మయ్య తదితరులు పాల్గొని ప్రసంగించారు. ముఠా కార్మికుల సమ్మెకు సిఐటియు ఎన్ టి ఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి హెచ్ శ్రీనివాస్, ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి ఎం. సాంబశివరావు,సిఐటియు పశ్చిమ నగర కార్యదర్శి ఈ.వి నారాయణ,ఎ ఐ టి యూ సి నగర నాయకులు పాల్గొని వీపి నాగేశ్వరరావు మద్దతును తెలియజేశారు. ఈ సమ్మె ర్యాలీలో పై ముఠా కార్మిక సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడుతూ... వన్ టౌన్ ప్రాంతంలోని వివిధ వ్యాపార అసోసియేషన్ల పరిధిలో ఉన్న వ్యాపార సంస్థల యందు ముఠా పని చేస్తున్న కార్మికులకు గత కూలి రేట్లు ఒప్పంద కాలం గడిచి ఆరు నెలలు దాటింది. అయినా యజమానులు ఇప్పటివరకు పట్టించుకోలేదన్నారు. వెంటనే చర్చలకు పిలిచి కూలి రేట్లు పెంచాలని రెండు నెలలుగా కార్మిక సంఘాలు చేస్తున్న ప్రయత్నాలను,రాసిన లేఖలను యజమానులు పట్టించుకోలేదని,చర్చలు ప్రారంభించలేదని చెప్పారు. యజమానుల వైఖరి వల్ల ముఠా కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారని, ఇప్పటికైనా చర్చల ద్వారా కూలి రేట్ల పెంపుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఠా సంఘాల నాయకులు వెంకట్రావు,దాసు,చిన్న ఆవులయ్య,చిన్న రామిరెడ్డి,కాశయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేడెక్కిన తిరువూరు రాజకీయం



**తిరువూరు,మార్చి 5 (వార్తాప్రభ) :** తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డ రాష్ట్ర ఆర్గానిక్ ప్రోడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ ఛైర్మన్ శావల దేవదత్.. ఎమ్మెల్యే కొలికపూడి సంస్కారహీనుడిగా ప్రవర్తిస్తున్నాడు.. నియోజకవర్గంలో కోనేరు రంగారావు, రక్షణ నిధి లాంటి వారు ఎప్పుడూ దళిత కార్డు వాడలేదు.. ఇప్పటినుండి నువ్వు ఏం చేసినా నిన్న అడ్డుకుంటాం..ఇప్పటినుంచి నీ అరాచకాలను అడ్డుకునేందుకు మొదటగా నేనే ఉంటాను..గత ప్రతిపక్ష హోదాలో పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే చివరి నిమిషంలో నీకు అవకాశం వచ్చింది.. నియోజకవర్గంలో నువ్వు అడుగుపెట్టే చోట అడ్డుకునే తీరుతాం.. పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకున్న కూడా నిన్ను వదిలేసిన ప్రసక్తే లేదు.. కొలికపూడి నువ్వాక ఉద్యమ నాయకుడివా..? హైదరాబాద్ నుండి నడిచొస్తే నీకు ఎంపీ గారే బ్రహ్మరథం పట్టారు. రైతు ఉద్యమం అని పెట్టావు కూర్చోవాడివి నువ్వే, గంట కొట్టేవాడివి నువ్వే, అన్ని నువ్వే.. మందకృష్ణ మాదిగ వెంట ఏమైనా ఒక కార్యక్రమం చేసావా అని నిలదీశారు.. ఉద్యమ నాయకుడు అంటే ఎంత సహనంగా ఉండాలి ఇలాంటి ఆదర్శభావాలు ఉండాలో తెలియదా..చంద్రబాబు టిడిపి జెండా అనే కిరటం నీ తల మీద ఉంచడం వలనేభరిస్తున్నాం,సహనంతో ఉన్నాం.. నెమలి దేవస్థానంలో ప్రోటోకాల్ గురించి మాట్లాడతావా.ఎంపీ కేశినేని చిన్ని లేకపోతే నువ్వెక్కడున్నావ్.. దేవాలయంలో స్వామివారికి పెట్టే పట్టు వస్త్రాలను లాక్కునే స్థాయికి దిగజారావు.. ఎక్కడికి వెళ్ళినా నువ్వు చేసిన ఘనకార్యం నుంచే మాట్లాడు కుంటున్నారు. గత సంవత్సరం మాదిరిగానే ఎంపీ పట్టు వస్త్రాలు సమర్పిస్తే, నువ్వు ముత్యాల తరంబ్రాలు అందజేశావు.. ఇప్పుడు అదే కదా జరిగింది.మరి నువ్వు కావాలని చేసినట్లు కాదా..ఎంపీ కేసినేని చిన్ని సహనాన్ని అక్కడ పాల్గొన్న వేలాది మందిని భక్తులు చూశారు.. నీ అనుకూల మీడియాలో నీకు ఇష్టం వచ్చినట్లు రాసుకుంటూ దళిత కార్డునువాడుకుంటున్నావు. 25 ఏళ్లుగా తిరువూరు నియోజకవర్గంలో ప్రతి అగ్రవర్ణ కులాలు సహకారంతోనే దళిత ఎమ్మెల్యే వారి భుజాల మీద మోస్తున్నారు. తిరువూరు నియోజకవర్గం ఎక్కడ ప్రస్తావన ఎక్కడ మొదలైందో తెలుసా.. కార్యకర్తలు అందరూ రోడ్ ఎక్కారు.. సాగనంపటం తథ్యం.. ఈరోజు నుంచి నువ్వు వైసిపి నాయకులతో అంటకాగి పనిచేస్కో. .కొంతమంది నాయకులు రెచ్చగొట్టి నువ్వేదో చేద్దామనుకుంటే నేను దళితుడ్నే నీ ఆటలు సాగనివ్వను. నీకు దమ్ముంటే రా మంద కృష్ణ మాదిగన్న దగ్గరికి వెళదాం నువ్వు నేను తేల్చుకుందాం..నువ్వు ఎంపీకి సవాలు విసురుతున్నావు.. తిరువూరులో నువ్వు నేను ప్రత్యక్ష ఎన్నికలకు వెళదాం.. నీ బలమేంటో నా బలం ఏంటో చూసుకుందాం.. గానుగపాడులో ఒక హోదాలో ఉండి స్వగ్రామంలో కేఎస్ జవహర్ ఫోటో తీపించావు..నువ్వు పెట్టిన నీ ఫ్లెక్సీని నేనే వెళ్లి తీయిస్తాను. కార్యకర్తలు అందరూ సహనం కోల్పోయారు, తీవ్ర నిరాశలో ఉన్నారు. ఇప్పుడు చేసేది డ్రగ్స్ పై దండయాత్ర కాదు..ఎమ్మెల్యే పై దండయాత్ర.. మేము అన్నదమ్ముల్లా ఉంటే ఎస్సీలంటూ విద్వేషాలు రెచ్చగొడతరా.. మాకొద్దు ఈ ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.నీ వికృతి చేష్టలను సైకో విధానాలను ప్రతి చోట ఎండగడతాం– శావల దేవదత్..

# నగరంలో విస్తృతంగా "గడప గడపకు సిపిఐ" !

## –రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఐ బలమైన శక్తిగా ఉంటుంది!!



**విజయవాడ పశ్చిమ,మార్చి 5 (వార్తాప్రభ) :** భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈ రోజు స్థానిక 50 వ డివిజన్ ఆధ్వర్యంలో గడప గడపకి సిపిఐ కార్యక్రమాని నిర్వహించడం జరిగి ంది. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భముగా కోటేశ్వరరరావు మాట్లాడుతూ స్థానిక సమస్యల పై సిపిఐ నాయకత్వం ఎల్లప్పుడు పోరాటాలు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై సమస్యలు పరిష్కరించడం ద్వారా పార్టీ బలోపేతానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భ ముగా కోటేశ్వరరావు డివిజన్ పరిధిలోని గడపగడపకు వెళ్లి స్థానిక ప్రజాల సమస్య లను అడిగి తెలుసుకుని సమస్యల పరిష్కారానికి స్థానిక నాయకత్వానికి తగిన సూచనలు చేసారు. ముఖ్యంగా పేద మధ్యతరగతి ప్రజలు అధికంగా నివసించే వన్ టౌన్ కొండప్రాంతాలలో ప్రజలకు ఇళ్లపట్టాలు , అలాగే వారికీ మౌలిక వసతుల కల్పన కేవలం విజయవాడ నగర పాలక సంస్థలో కమ్యూనిస్టులు అధికారంలో ఉన్నపుడే జరిగిందని. అటువంటి కమ్యూనిస్టులు ముఖ్యంగా సిపిఐ కి నగర పాలక సంస్థలో ప్రాతినిధ్యం లేకపోవడంతో పాలన వ్యవస్థ అస్తవ్యస్తమై ప్రజలు ఇక్కట్లపాలు అవుతున్నారని, రానున్న నగర పాలక సంస్థ ఎన్నికల్లో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే సిపిఐ శ్రేణులను నగర పాలక సంస్థకు పంపిన ట్లైతే ప్రజా వాణిని కార్పొరేషన్ లో వినిపించడానికి అవకాశం ఏర్పడి ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్న విషయం ప్రజలు గుర్తెరిగి రానున్న ఎన్నికలలో పార్టీ ఋలను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా డివిజన్ పార్టీ సీనియర్ సభ్యుడు ఒడుగు హేమరాజ్ గారికి అస్వస్థతగా ఉన్న విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకొని కష్టాల్లో ఉన్న కార్యకర్తలకు పార్టీ నాయకత్వం అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వారిని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడయ్య, మోకా దుర్గారావు, గాడి రాము, పిట్టా అప్పారావు,కాగితాల కనకారావు, బల్ల నరసింహరాజు, నడకుదుటి సూర్యనారాయణ, రావడ దేవుడమ్మ, ఓతడి వెంకటరమణ, గోళ్ళ శ్రీనివాస్, హరిమాణిక్యం సాయి ప్రసాద్, బోరా రాము తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర యూనివర్సిటీ డిగ్రీ,పిజి కోర్సులకు ఆహ్వానం

● కె.వి.ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ●కే వెంకటేశ్వరరావు (కె.వి.ఆర్ )




**విస్సన్నపేట,మార్చి 5 (వార్తాప్రభ) :** స్థానిక మండల పరిసర ప్రాంతవాసులకు ఉద్యోగులకు గృహిణిలకు పెళ్లయిన తర్వాత చదువుకు అంతరాయం ఏర్పడింది అనిబాధపడే వారికి ఆంధ్ర యూనివర్సిటీ ఆన్లైన్ మరియు డిస్టెన్స్ కోర్సులను అందిస్తుందని కె.వి.ఆర్ ఒకేషనల్ అండ్ జూనియర్ కాలేజీ అధినేత కె.వి.ఆర్ మీడియా సమావేశంలో తెలియజేశారు. కె.వి.ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ నుండి విస్సన్నపేట వి ఎం బంజర్ , విజయవాడ మైలవరం నూజివీడు తదితర కేంద్రాల నుండి ప్రతి ఒక్కరికి అందుబాటులో ఆంధ్రా యూనివర్సిటీ ఆన్లైన్ డిగ్రీ అండ్ పీజీ కోర్సులు చదువుకునే వారికి వారి కలల సాకారానికి తామ సంస్థ ద్వారా భరోసా ఇస్తున్నామని కె.వి.ఆర్ తెలిపారు. 25వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని అదనపు సమాచారం కొరకు తమను సంప్రదించవలసిందిగా 95500 90339, 7207844688 నంబర్లను సంప్రదించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

# కోడూరుపాడు లో హైస్కూల్ విద్యార్థులకు సైకిళ్ళు బహూకరించిన అయ్యప్ప భక్తులు





**హనుమాన్ జంక్షన్,మార్చి 5 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం కోడూరుపాడు గ్రామంలో అయ్యప్ప స్వామి వారి 19వ వార్షిక జన్మదినోత్సవాన్ని గురువారం రామాలయం నందు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు ప్రత్యేకంగా చేయించిన ప్రసాదాన్ని అందజేశారు. అయ్యప్ప స్వామి పుట్టినరోజును పురస్కరించుకుని కోడూరుపాడు గ్రామం నుండి వీరవల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌కు ప్రతిరోజూ నడుచుకుంటూ పాఠశాలకు వెళ్లి చదువుకుంటున్న ఐదుగురు విద్యార్థులను గుర్తించి వారికి ఐదు సైకిళ్లు చందు శ్రీనివాసరావు, చందు సాంబశివరావు (గుంటూరూ జిల్లా మంచల గ్రామశీ) మునకాల తాతారావు, వక్కలగడ్డ నాగేశ్వరరావు ప్రోత్సాహంతో గురువారం విద్యార్థులకు సైకిళ్లను అందజేసారు. ఈ సందర్భంగా చందు శ్రీనివాసరావు మాట్లాడుతూ నడిచివెలుతు కష్టపడుతున్న విద్యార్థులు చదువుకు సమయానికి పాఠశాలకు చేరుకోవడంలో ఈ సైకిళ్లు ఉపయోగపడతాయని అన్నారు. అలాగే వారు మరింత ఉత్సాహంతో చదువులో ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. అందుకే ఈ సైకిళ్ళ ను అందిస్తున్నట్లు చందు శ్రీనివాసరావు తెలిపారు.

# మందా కృష్ణ మాదిగ ఘన సత్కారం





**పెనుగంచిప్రోలు,మార్చి 5 (వార్తాప్రభ) :** జగ్గయ్యపేట నియోజకవర్గం, పెనుగంచిప్రోలు గ్రామంలో శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా చిన్న తిరునాళ్లలో శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవాలయంలో అనాదిగా వస్తున్న సంప్రదాయం ప్రకారం మాదిగలు తొలి పొంగళ్ళు సమర్పించే ఆచారం లో భాగంగా మొట్ట మొదటి బోనం ఎత్తుకొని పొంగళ్ళు యం ఆర్ పి ఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా ఏర్పాటు చేసిన స్థానిక మాదిగ గ్రామ పెద్దలకు, మహిళలకు,జగ్గయ్యపేట నియోజకవర్గం లోని వివిధ మండల గ్రామాల నుండి వచ్చిన ప్రజలకు మరియు కృష్ణ మాదిగ కు ధన్యవాదాలు తెలుపుతూ ఘనంగా ఆహ్వానించి శాలు వాతో సత్కరించారు. దేవాలయ మరియు తిరుపతమ్మ అమ్మవారి చరిత్రను వివరించిన దేవాలయ చైర్మన్ కి వారి సిబ్బందికి, జగ్గయ్యపేట నియోజకవర్గం యం ఆర్ పి ఎస్.,యం ఎస్ పి మరియు అనుబంధ సంఘాల కమిటీ పక్షాన చింతిరాల గోపి మాదిగ యం ఆర్ పి ఎస్ జగ్గయ్యపేట నియోజకవర్గం ఇంచార్జీ చింతి రాల గోపి మాదిగ కృతజ్ఞతలు తెలిపారు...

# వేం నరేందర్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం



**ఎల్బీనగర్,మార్చి 5 (వార్తాప్రభ) :** తెలంగాణ రాజ్యసభ ఎంపీగా అసెంబ్లీలో నామినేషన్ దాఖలు చేసిన వేం నరేందర్ రెడ్డి ని మాజీ ఎమ్మెల్సీ,రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు ఎగ్గే మల్లేశం కురుమ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నరేందర్ రెడ్డికి పూల బొకే అందజేసి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి రాజ్యసభలో విజయవంతంగా సేవలందించాలని మాజీ ఎమ్మెల్సీ ఆకాంక్షించారు.

# సామాజిక కార్యకర్త బి ఎస్ ఎస్ నారాయణ కు ఆశీస్సులు అందించిన ఎంపీడీవో



**విస్సన్నపేట,మార్చి 5 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కొండ పర్వ గ్రామంలో సామాజిక కార్యకర్త బోట్ల శివ సత్యనారాయణ వివాహ కార్యక్రమానికి ఎంపీడీవో చిన్న రాట్నాలు హాజరై నూతన దంపతులకు తమ ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్లలో ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణ అందిస్తున్నాం

### –విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ,మార్చి 5 (వార్తాప్రభ) :** అన్న క్యాంటీన్లో ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిస్తున్నామని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా కృష్ణలంక నేషనల్ హైవే సాయిబాబా గుడి వద్ద గల అన్న క్యాంటీన్ మరియు పటమట, బెంజ్ సర్కిల్, లబ్బీపేట, మహాత్మా గాంధీ రోడ్, నేషనల్ హైవే ప్రాంతాలన్నీ పర్యటించి నగరంలోని పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోగల అన్ని అన్నా క్యాంటీన్లలో ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిస్తున్నామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా త్రాగునీరు, వాడుకనీరు, అంతరాయం లేకుండా సౌకర్యం కల్పిస్తున్నారని, ప్రజల అభిప్రాయాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అన్న క్యాంటీన్ నిర్వహణను ఎప్పటికప్పుడు మెరుగు పరుస్తున్నామని తెలిపారు. ఈ పర్యటనలో సర్కిల్ 3 జోనల్ కమిషనర్ కె. షమ్మీ, సిబ్బంది పాల్గొన్నారు.

# సైనిక స్కూల్ ఎంట్రన్స్ పరీక్షా ఫలితాల్లో... క్రాంతి కీన్ అకాడమీ సత్తా.

### –టాప్ మార్కులతో.... 30 మంది విద్యార్థుల విజయ దుందుభి.

**జవహర్ నగర్/దమ్మాయిగూడ,మార్చి 5 (వార్తాప్రభ) :** దేశవ్యాప్తంగా నిర్వహించిన సైనిక స్కూల్ ప్రవేశ పరీక్ష (ఏఐఎస్ఎస్ఈఈ) 2026 పరీక్షా ఫలితాల్లో దమ్మాయిగూడ క్రాంతి కీన్ అకాడమీ విజయ దుందుబి మోగించింది. ఈ పరీక్షలో అకాడమీకి చెందిన విద్యార్థుల్లో 260 కంటే ఎక్కువ మార్కులు 30 మంది విద్యార్థులు సాధించడం విశేషం. గత 20 సంవత్సరాలుగా విద్యారంగంలో అనేక సేవలు అందిస్తున్న క్రాంతి కీన్ అకాడమీ నాయకత్వం విద్యార్థుల విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా క్రాంతి కీన్ అకాడమీ ప్రిన్సిపల్ మాట్లాడుతూ సైనిక్ స్కూల్స్లో సీబీఎస్ఈ విధానంలో నాణ్యమైన విద్యతో పాటు ఆర్మీ ఓరియంటెడ్ ట్రైనింగ్ ఇవ్వబడుతుందని క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను, నైతిక విలువలను, సామాజిక లక్షణాలను, అభివృద్ధి చేస్తూ దేశ రక్షణ రంగానికి భవిష్యత్ నాయకులను తయారు చేయడంలో సైనిక స్కూల్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. క్రాంతి కీన్ అకాడమీ విద్యార్థులు ఉత్తమ మార్కుల సాధించడం గర్వంగా ఉందన్నారు. ఏఐఎస్ఎస్ఈఈ 2026 ఫలితాల్లో వరుసగా శౌర్య (381మార్కులు), ప్రతీక్ యాదవ్ (276 మార్కులు), శ్రీ వాస్తవ రెడ్డి (376 మార్కులు),



ఫల్గుణి(276 మార్కులు), ధ్రువ తేజ్ (272 మార్కులు), అన్ను మన్ (272 మార్కులు), నిహాల్( 270 మార్కులు) యశ్ దీప్ (270 మార్కులు) సాధించారని ఈ ఫలితాలు మా అకాడమీకి గర్వకారణం అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉత్తమ ర్యాంకులతో విజయ దుందుభి మోగిస్తామని తెలిపారు.

# విజయవాడ నగరం పోస్టర్ రహిత నగరం

- పోస్టర్లను అతికించుట నిషేదం- చట్టరీత్యా శిక్షార్హులు
- విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాలు





**విజయవాడ పశ్చిమ,మార్చి 5 (వార్తాప్రభ) :** విజయవాడ నగరం పోస్టర్ రహిత నగరం అని, పోస్టర్లను అతికించుట నిషేదం అని, పోస్టర్లు అతికించినవారు చట్టరీత్యా శిక్షార్హులు అని వి ఎమ్ సి కమిషనర్ అన్నారు. గురువారం ఉదయం నగరంలో ప్రత్యేక డ్రైవ్ ని నిర్వహించి పటమట, బెంజ్ సర్కిల్, ఎంజీ రోడ్ మరియు పలు ప్రాంతాలలో పోస్టర్లను తొలగించారని తెలిపారు . విజయవాడ నగరం పోస్టర్ రహిత నగరం అయినందున కొన్ని నియమ నిబంధనలను పాటించవలసివుంటుందని అన్నారు. అందులో భాగంగా విజయవాడ నగరం లో ప్రజారోగ్యం మరియు పర్యావరణ పరిస్థితులు దృష్టిలో వుంచుకొని, నగర సుందరీకరణను కాపాడుకొనుటకు నగరంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు భవనములు/ ప్రహరి గోడలు/ట్రాఫిక్ డివైడర్లు/ కరెంటు పోల్స్/ ట్రాఫిక్ ఇలాండ్స్ / ఫ్లైఓవర్లు/ బ్రిడ్జిలు తదితర ప్రాంతములలో పోస్టర్లను అతికించుట నిషేదం అని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఇకపై ఏదైనా సంస్థల వారు తమ ప్రకటనల నిమిత్తము వాల్ పోస్టర్లను నగరంలో పైన వుదహరించిన విదముగా ఎక్కడైనా అతికించిన యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోనబడునని, వారి వద్ద నుండి అనగా ప్రకటన దారులు/ప్రింటింగ్ ప్రెస్ వారి నుండి ఒక లక్ష రూపాయల వరుకు గరిష్ట పేనాలిటి వసూలు చేయుబడునని మరియు నగరంలో ఇప్పటికె పైన ఉదహరించిన ప్రాంతములలో పోస్టర్లను అతికించిన మరియు ప్రింటింగ్ చేసిన వారలను గుర్తించటమైనదని, వారందరిపై తదుపరి చర్యలను తెసుకోనుట మరియు క్రిమినల్ కేసులు నమోదుచేయుట జరుగుతుంది అని సదరు ప్రకటన దారులు/ప్రింటింగ్ ప్రెస్ వారికీ గమనించగలరని కమిషనర్ కోరారు.

# మహా కుంభాభిషేకం కార్యక్రమానికి సర్వం సిద్ధం

### –విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర




**విజయవాడ పశ్చిమ,మార్చి 5 (వార్తాప్రభ) :** మహా కుంభాభిషేకం కార్యక్రమానికి విజయవాడ నగరపాలక సంస్థ వారి తరఫునుండి ఏర్పాటు చేసే త్రాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, పారిశుధ్య నిర్వహణకు పక్క ప్రణాళిక తో సిబ్బంది సర్వం సిద్ధం అని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మహా కుంభాభిషేకం కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా 5 వాటర్ స్టాక్ పాయింట్లతో, 44 వాటర్ పాయింట్లు లలో 12 లక్షల వాటర్ బాటిళ్లు, 44 పాయింట్ లలో 750 పారిశుద్ధ్య కార్మికులతో, 7 ప్రాంతాలలో 100 తాత్కాలిక మరుగుదొడ్లు, 24 గంటలు ప్రతి వాటర్ పాయింట్ లో సెక్రటరీ సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రతినిత్యం భక్తులకు త్రాగునీటిలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా వెంటనే స్టాక్ పాయింట్ల నుండి త్రాగునీరుని తీసుకొచ్చేటట్టు ఏర్పాటు చేసే విధంగా కమాండ్ కంట్రోల్ రూమ్ సహాయంతో 24 గంటలు మూడు షిఫ్ట్ లో పనిచేసే సచివాలయం సిబ్బందిని ఏర్పాటు చేశామని అన్నారు. శుక్రవారం, శనివారం, ఆదివారం జరిగే మహా కుంభాభిషేకం కార్యక్రమంలో ఉదయం 6 గంటల నుండి విధులు నిర్వహించేందుకు గురువారం సాయంత్రం సిబ్బందికి ఏ ప్రాంతంలో డ్యూటీ వేశారో, ఆ ప్రాంతాన్ని చూసుకొని రేపొద్దున ఎటువంటి ఇబ్బందులు లేకుండా వెంటనే వీధిలోకి హాజరు కావాలని, అధికారులు మరి సిబ్బందిని పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు చూసుకోవాలని ఆదేశించారు.

# వేం నరేందర్ రెడ్డి కి అనిల్ కుమార్ యాదవ్ అభినందన



**శేరిలింగంపల్లి,మార్చి 5 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా పనిచేసిన వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నిక కానున్న నేపథ్యంలో ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్ వేం నరేందర్ రెడ్డి స్వగృహాన్ని సందర్శించి అభినందనలు తెలిపారు. రాజ్యసభ సభ్యుడిగా ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం రావాలని ఆకాంక్షించారు.

# వడ్డేపల్లి కి హోలీ శుభాకాంక్షలు తెలిపిన దుర్గాప్రసాద్ రావు



**కూకట్‌పల్లి,మార్చి 5 (వార్తాప్రభ) :** కూకట్ పల్లి డివిజన్ సీనియర్ బీజేపీ నాయకులు పి. దుర్గాప్రసాదరావు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కి హోలీ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా, పి. దుర్గాప్రసాదరావు,వడ్డేపల్లి కుటుంబ సభ్యులకు, పార్టీ నేతలతో కలిసి హోలీని సంతోషంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రంగుల పండుగను సమాజంలో సఖ్యత మరియు ఏకతాను ప్రోత్సహించే దిశగా ప్రతి ఒక్కరూ పాటించాలి అని పి. దుర్గాప్రసాదరావు ఆకాంక్షించారు.

# దుర్గా భవానీ మాత ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి - ఎంపీ కేశినేని శివనాథ్ ( చిన్ని)

- గురునానక్ కాలనీలో కనకదుర్గా భవానీ మాతాజీ ప్రాణ ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్





**విజయవాడ పశ్చిమ,మార్చి 5 (వార్తాప్రభ) :** కనకదుర్గా భవానీ మాత ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ ( చిన్ని) అన్నారు. గురునానక్ కాలనీలోని శ్రీ రామ మందిర్ సభా ఆలయ ప్రాంగణంలో శ్రీ కనకదుర్గా భవానీ మాతాజీ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్ ( చిన్ని) ముందుగా కనకదుర్గా భవానీ మాతాజీ ప్రాణ ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) కు రామ్ మందిర్ సభ కమిటీ ప్రతినిధులు ఘన స్వాగతం పలికి మర్యాద పూర్వకంగా సత్కరించారు. ఎంపీకి స్వాగతం పలికిన వారిలో శ్రీ రామ్ మందిర్ సభా కమిటీ సభ్యులు గోపాల్ శర్మ, సునీల్ చడ్డా, ఎస్ ఎన్ కుమార్ , సుభాష్ చంద్ర గుప్తా తదితరులు ఉన్నారు.

# నాగోల్ ఎస్ టి పిని పరిశీలించిన కేటీఆర్

- మూసి ప్రాంత సమస్యలపై కాంగ్రెస్‌పై విమర్శలు.
- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో మీటింగ్.



**ఎల్బీనగర్,మార్చి 5 (వార్తాప్రభ) :** బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన నాగోల్‌లోని సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్ టి పి)ని మాజీ మంత్రి కేటీఆర్ గురువారం సందర్శించారు. మూసి పరివాహక ప్రాంత ప్రజల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని ఆయన విమర్శించారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా నాగోల్‌లో అభివృద్ధి చేసిన మూసి ప్రాంతాన్ని కూడా కేటీఆర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమ్మద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, చామకూర మల్లారెడ్డి, ముఠాగోపాల్ తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మూసి పరివాహక ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

# ఎండ తీవ్రత పెరుగుతోంది... వడదెబ్బపై అప్రమత్తంగా ఉండాలి

### –రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్ఓ డా. లలితాదేవి.



**ఎల్బీనగర్,మార్చి 5 (వార్తాప్రభ) :** వేసవి కాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రజలు వడదెబ్బ (హీట్ స్ట్రోక్)పై పూర్తిగా అవగాహన కలిగి జాగ్రత్తలు పాటించాలని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డీఎంహెచ్ఓ డా. లలితా దేవి సూచించారు. ఎండ తీవ్రత వల్ల శరీర ఉష్ణోగ్రత అధికంగా పెరిగి మెదడుపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని ఆమె తెలిపారు. వడదెబ్బ లక్షణాలుగా చెమట పట్టకపోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణుకు, మగత, ఫిట్స్ రావడం లేదా అపస్మారక స్థితి కనిపించవచ్చని చెప్పారు. అలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప వైద్యుడిని సంప్రదించాలని సూచించారు. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండలో బయట పనులు చేయకుండా ఉండాలని, బయటకు వెళ్లేటప్పుడు గొడుగు, టోపీ వాడాలని, తాగునీరు వెంట తీసుకెళ్లాలని సూచించారు. వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే నీడలోకి తీసుకెళ్లి చల్లని నీటితో శరీరాన్ని చల్లబరచాలని, అవసరమైతే మజ్జిగ, ఓఆర్ఎస్ వంటి ద్రావణాలు ఇవ్వాలని తెలిపారు. ప్రజలందరూ జాగ్రత్తలు పాటించి ఆరోగ్యంగా ఉండాలని డీఎంహెచ్ఓ డా. లలితాదేవి విజ్ఞప్తి చేశారు.

# బాణాసంచా కేంద్ర యజమానులు అరెస్టు

● వారి ఆస్తుల స్వాధీనానికి చర్యలు ● నిబంధనలు కచ్చితంగా పాటించాలి ● ఎస్పీ బిందు మాధవ్ వెల్లడి



**కాకినాడ, మార్చి 5 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో సంచలనం కలిగించి సుమారు 28 మందికి పైగా మృతులకు కారణమైన బాణాసంచా యజమానులను అరెస్టు చేసామని కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ వెల్లడించారు. వీరికి సంబంధించిన ఆస్తులపై సంబంధిత తహశీల్దార్, సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు తెలియజేశామని పూర్తి వివరాలు వచ్చిన తర్వాత వాటిని స్వాధీనం చేసుకుని మృతులు, బాధిత కుటుంబాల వారికి ఇచ్చేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. అలాగే కాకినాడ జిల్లాలో నిబంధనలు పాటించని, అనుమతించిన దానికంటే అధికంగా నిల్వ చేసిన బాణాసంచా కేంద్రాల తయారీదారులు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని లేని పక్షంలో ఆ కేంద్రాలు మూసివేయడం కాకుండా వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని ఎస్పీ హెచ్చరించారు. గురువారం కాకినాడలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ జి బిందు మాధవ్ విలేకరులతో సమావేశం నిర్వహించి సామర్లకోట మండలం వేట్లపాలెంలోని సూర్యశ్రీ ఫైర్ వర్క్స్ కేంద్రంలో బాణాసంచా పేలిన దుర్ఘటనలో యజమానులైన అడబాల అర్జున్ , అడబాల వీరబాబు వారి తండ్రి అడబాల శ్రీనివాసరావు (దుర్ఘటనలో చనిపోయారు)లపై కేసు నమోదు చేశామని చెప్పారు. ఈ కేసులో ఇప్పటివరకు 28 మంది చనిపోగా, దుర్ఘటన జరిగిన స్థలంలోనే 20 మంది చనిపోవడం చాలా దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. పరిమితికి మించి ముడి సరుకు కొనుగోలు చేయడమే కాకుండా అధిక శాతంలో నిల్వ పెట్టుకోవడంతో ఇది ప్రమాదవశాత్తు పేలి పోయి ఉండవచ్చని అనుకుంటున్నట్లు వెల్లడించారు. దీనిపై పూర్తి విచారణ నివేదిక రానుందని త్వరలోనే వెల్లడిస్తామని చెప్పారు. బాణాసంచా తయారు చేసే కేంద్రానికి గడువు ఈ ఏడాది మార్చి 31వ తేదీతో ముగుస్తుందని అందువల్ల వీరు అధిక శాతంలో తయారుచేసి విక్రయించాలనే ఉద్దేశంతో ప్లాస్టిక్ జువ్వ గుల్లలు, ప్లాస్టిక్ చిచ్చుబుడ్డి గుల్లలలో మందు గుండు పదార్థాలను అధికంగా నింపారన్నారు. ఈనెల మూడో తేదీన జగ్గంపేట మండలం మల్లిసాలలో జరిగే సింగారమ్మ తల్లి జాతరకు మందు గుండు సామాను అధికంగా ఆర్డర్ రావడం వల్ల ఎక్కువ సామాను కాల్చాలని నిర్ణయించి భారీగా ఈ తయారుచేసి పెట్టినట్లు ఎస్పీ వెల్లడించారు. అధిక ఆర్డర్లు రావడం, లైసెన్స్ గడువు సమీపించడం, నిబంధనలు పాటించకపోవడం, అధిక మోతాదులో ముడి పదార్థాలు నిల్వ చేయడం, అనుభవం లేని కార్మికులని ఎక్కువ సంఖ్యలో నియమించడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్టుగా ప్రాథమిక విచారణలో తేలిందని చెప్పారు. ఈ దుర్ఘటనపై సామర్లకోట మండల తహశీల్దార్ కె చంద్రశేఖర్ రెడ్డి ఫిర్యాదు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. బాణాసంచా తయారీ కేంద్ర నిర్వాహకులు అడబాల అర్జున్, అడబాల వీరబాబులు గురువారం మధ్యాహ్నం సామర్లకోట రైల్వే గూడ్స్ షెడ్డు వద్ద రైలులో వెళ్లేందుకు వేచి ఉండడంతో గమనించిన పోలీసులు వారిని అరెస్టు ఎస్పి బిందు మాధవ్ చెప్పారు. వీరిని కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పెద్దాపురం డీఎస్పీ కేవీవీ సత్యనారాయణ, సామర్లకోట సీఐ ఎకె క్రిష్ణ భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంగన్‌వాడీ సిబ్బందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు



**చంద్రగిరి,మార్చి 5 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో, చంద్రగిరి ప్రభుత్వ ఆసుపత్రిలోని టాటా క్యాన్సర్ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ చంద్రగిరి మండలంలో పనిచేస్తున్న ఆంగన్‌వాడీ కార్యకర్తలు మరియు ఆంగన్‌వాడీ సహాయకులకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ పి. ఆర్.ప్రదీప తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల ద్వారా మహిళల్లో వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి, అవసరమైన వైద్య అందించేలా చూడటం జరుగుతుందని తెలిపారు. ఇందులో ముఖ్యంగా ఓరల్, సర్వికల్ మరియు బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేపట్టారు. అదేవిధంగా మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని బ్లడ్ ప్రెషర్ మరియు షుగర్ పరీక్షలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు తమ ఆరోగ్యంపై మరింత అవగాహన పెంపొందించుకోవాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో టాటా క్యాన్సర్ కేర్ ఫౌండేషన్ డిస్టిక్ ప్రోగ్రాం మేనేజర్ పీవీ హేమంత్ కుమార్ , నర్స్ బి. అమరావతి,ఐసిడిఎస్ సూపర్వైజర్, అంగన్వాడీ కార్యకర్తలు మరియు అంగన్వాడీ హెల్పేర్ లు పాల్గొన్నారు.

## ఏం.ఎల్. ఏ.కి గ్రామస్తుల కృతజ్ఞతలు



**గన్నవరం,మార్చి 5 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం ఓంద్రంపాడు గ్రామంలో ఎప్పటినుంచో అపరిష్కృతంగా ఉన్న జిల్లా పరిషత్ రోడ్డుకు ఎనర్జీయస్ ద్వారా నిధులు మంజూరు చేసి తారు రోడ్ ని నిర్మాణం పూర్తి చేయించి, గ్రామస్తుల రహదారి ఇబ్బందులు తొలగించిన గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కి ఓంద్రంపాడు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. సుమారు 16 ఏళ్లుగా ఈ రోడ్డు గుంటలు పడిపోయి ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు పడిన గ్రామస్తులకి తారు రోడ్డు నిర్మాణంతో సుఖవంతమైన ప్రయాణం రావడంతో కూటమి ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యేకి మరోసారి ధన్యవాదాలు తెలిపారు.

## ఇబ్రహీంపట్నంలో నీతి ఆయోగ్ అధికారి పర్యటన



**ఇబ్రహీంపట్నం,మార్చి 5 (వార్తాప్రభ) :** నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో అమలవుతున్న ఆకాంక్షిత బ్లాకు కార్యక్రమం (ఏబీపీ)-సంపూర్ణతా అభియాన్ 2.0 కార్యక్రమంలో భాగంగా నీతి ఆయోగ్ అధికారి రాధికా ములే గురువారం ఇబ్రహీంపట్నం మండలంలో సందర్శించారు. పర్యటనలో భాగంగా ఆమె మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం, ప్రభుత్వ పాఠశాల, పశుసంవర్ధక శాఖ కార్యాలయం, రైతు సేవా కేంద్రం తదితరాలను సందర్శించి అక్కడ అందుతున్న సేవలు, అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను పరిశీలించారు. అదే విధంగా గుంటుపల్లి గ్రామంలోని రేజ్ సెంటర్ సెంటర్ ను కూడా సందర్శించి అక్కడ మహిళలకు అందిస్తున్న నైపుణ్య శిక్షణలు, ఉపాధి అవకాశాలు మరియు స్వయం ఉపాధి కార్యక్రమాల గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆకాంక్షిత బ్లాకు కార్యక్రమం కింద నిర్దేశించిన ఆరు కీలక పురోగతి సూచికలు (కేపీఐ) పూర్తిస్థాయిలో సాధించేందుకు ఇబ్రహీంపట్నం మండల అధికారులు కృషి చేస్తున్నారని రాధికా ములే గారు అభినందించారు. మండలంలో కార్యక్రమాల అమలు సమర్థవంతంగా జరుగుతోందని ఆమె పేర్కొన్నారు. కలెక్టర్ డా. లక్ష్మీశ గారి ఆధ్వర్యంలో సంపూర్ణతా అభియాన్ 2.0 కార్యక్రమం జిల్లాలో సమర్థవంతంగా అమలవుతూ మంచి ఫలితాలు సాధిస్తోందని ఆమె తెలిపారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి, వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాల పురోగతిపై సమీక్ష చేపట్టారు. అలాగే మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో పరస్పర చర్చ జరిపి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శకుంతల, తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు, ఎంఏవో రజని, ఎంఈవో పుష్పలత, ఎంవో పర్వీన్, ఏబీపీ కోఆర్డినేటర్ శ్రీనివాస్, డిప్యూటీ ఎంపిడివో మనోజ్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతుల నిరసన



**ఇబ్రహీంపట్నం,మార్చి 5 (వార్తాప్రభ) :** తమకు పట్టదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని తహశీల్దార్ కార్యాలయం ఎదుట మూలపాడు గ్రామం రైతులు నిరసన కు దిగారు.పీఏసీఎస్ చైర్మన్ గరికపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇబ్రహీంపట్నం తహశీల్దార్, విఆర్వో ఇవ్వకుండా తిప్పుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాసిల్దార్ నీతి ఆయోగ్ అధికారుల పర్యటనలకు వెళ్తున్నానని, వారి డిమాండ్లను ఉన్నది అధికారులకు తెలియజేస్తారని వారికి తెలిపారు.

# సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర వెలకట్ట లేనిది - జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**అమలాపురం,మార్చి 5 (వార్తాప్రభ) :** సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర వెలకట్ట లేనిదని ఒక కుటుంబం బాగుండాలన్నా, పురోగమించాలన్నా అది మహిళా సాధికారతతోనే సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు గురువారం ఈ నెల 8వ తేదీ ప్రపంచ మహిళా దినోత్సవ ముందస్తు ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో మహిళలు అన్ని రంగాల్లో నూ పురుషులతో సమా నంగా రాణిస్తూ, తమదైన ముద్ర వేస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు ద్వారా మహిళల ఆర్థిక, సామాజిక భద్రతకు బాటలు వేయాలన్నారు జిల్లా యంత్రాంగం తరపున మహిళా భద్రతకు, విద్యకు మరియు ఆరోగ్యానికి మేము అత్యంత ప్రాధాన్య త ఇస్తున్నామన్నారు మహిళలు తమలోని శక్తిని గుర్తించి, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసే విధంగా ప్రోత్సహించాలన్నారు ?మహిళా సంక్షేమ పథకాల పై అవగాహన సదస్సుల నిర్వహణమహిళా సాధి కారతకు ప్రాధాన్యతనిస్తూ మహిళా సంఘాల అభివృ ద్ధి, ఆర్థిక సాధికారతకు సంబంధించి చేపట్టాల్సిన కార్యక్రమాలపై అధికారు లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో మహిళలను ఆహ్వానించి వారి ప్రసంగాలను ఏర్పాటు చేయాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రేరణ కలిగించేలా అనుభవజ్ఞుల భాగస్వా మ్యంతో ప్రసంగాలు నిర్వహించాలని తెలిపారు. అలాగే జిల్లాలో పలు అభి వృద్ధి పథకాలు ద్వారా విజయాలు సాధించిన మహిళా వ్యవస్థాపకులను ప్రశంసా పత్రాలతో సత్క రించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మహిళా సాధికారతను బలోపేతం చేసే దిశగా ఆర్థిక చేరిక మరియు బ్యాంక్ లింకేజ్ కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందు లో భాగంగా బ్యాంక్ లింకేజీ, శ్రీనిధి లోన్స్, ఉన్నతి మరియు కమ్యూ నిటీ ఇన్వెస్ట్మెంట్ ఫండ్ కింద మెగా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. జిల్లా లో సాధించిన విజయాలు మరియు నిర్దేశించిన లక్ష్యాలను ప్రకటించి మహిళా సంఘాలకు మరింత ప్రోత్సాహం కల్పించాలని తెలిపారు. బ్యాంక్ లింకేజీ లక్ష్యాల పురోగతిని నిరంతరం సమీక్షించి వాటి సాధనకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ పేదరిక నిర్మూలన కార్యక్రమాల ద్వారా ఎంటర్‌ప్రైజ్ ప్రమోషన్, లఖపతి దీదీ కార్యక్రమాల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే జిల్లా కార్యాచరణ ప్రణాళికలు రాష్ట్ర లక్ష్యాలకు అనుగు ణంగా ఉండేలా సమన్వ యం చేసుకోవాలని సూచించారు. 7 తేదీన మహిళా పోలీసులతో జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి గడియార స్తంభం వరకు బైక్ ర్యాలీ నిర్వహించను న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి, కొత్తపేట రామచంద్రపురం ఆర్డిఓ జి మమ్మీ ఐసిడిఎస్ పిడి కె నాగమణి పి డి డ్వామా ఎస్ మధుసూదన్ బి ఎల్ డి ఓ లు ఏపీఎంలో పాల్గొ న్నారు

# కాగితాలకే పరిమితమైన మహిళా సాధికారత !...పంచదార్ల దుర్గంబ





**విజయవాడ పశ్చిమ,మార్చి 5 (వార్తాప్రభ) :** మార్చి 8 తేదీ అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భముగా మహిళా సమాఖ్య రాష్ట్ర సమితి వారోత్సవాలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో గురువారం ఉదయం స్థానిక కొత్తపేట నెహ్రూబొమ్మ సెంటర్లో మహిళా సమాఖ్య నాయకురాలు దుర్గాసి రమణమ్మ ఆధర్యంలో మహిళా సమాఖ్య పతాకావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నగర కార్యదర్శి పంచదార్ల దుర్గంబ మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు గడిచినప్పటికీ మహిళా సాధికారత అన్నది కేవలం కాగితాలకే పరిమితమైనది తప్ప పాలకుల విధానాల వలన ఆచరణకు నోచుకోవడంలో మాత్రం విఫలమవుతుందన్నారు. అలాగే ఎన్నో పోరాటాల ఫలితముగా సాధించుకున్న మహిళా చట్టాల అమలులో ప్రభుత్వాలు సవతి తల్లి విధానం అవలంభిస్తున్నాయని ఎద్దేవా చేసారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మద్యం, ఏరులై పారుతుందని,విచ్చలవిడిగా గుడి, బడి,రహదారి అనే వ్యత్యాసం లేకుండా మద్యం షాపులు ఏర్పాటు చేయడం, అలాగే విశృంఖలంగా గంజాయి వినియోగం పెరిగిపోవడంతో మనిషిలో ఉన్న మృగశీ బహిర్గతమై మహిళలపై అనేక ప్రాంతాలలో దాడులు, అత్యాచారాలు జరుగుతున్నప్పటికీ పాలకులు ఇవేమి పట్టనట్టు వ్యవహరిస్తూ వారి పాలనా వైఫల్యాలను కప్పి పంచుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్నికల జరిగి దాదాపు 20 నెలలు గడుస్తున్నా ఎన్నిక సమయంలో కూటమి నేతలు ప్రతి మహిళాకు నెలకు 1500 ఇస్తాము అన్న హామీ ఏమైనట్టు, అలాగే రెండు గ్యాస్ సిలెండర్ ఉచిత పథకం ఇప్పటివరకు ఇంతమందికి ఇచ్చారు, ఎన్ని సిలెండర్లకు ఇచ్చారని ప్రశించారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో మహిళకు ఇచ్చిన ఎన్నికల హామీల అమలుకై మహిళా సమాఖ్య ఉద్యమిస్తుందని అన్నారు. అంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నగర అధ్యక్షురాలు ఓర్సు భారతి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భముగా అంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో రేపు జరగనున్న ప్రదర్శన అంతరం లెనిన్ సెంటర్లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర నాయకురాలు డి.సీతారావమ్మ, అండిమాని నాగమణి, వాకాడ భారతి, కె.సావిత్రి, కె.నీలమ్మ, కె.కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# "ఎల్టైడ్ ఏఆర్ 243" మిర్చి రకంతో రైతులకు కాసుల వర్షం

● తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం ఏఆర్ 243 తోనే సాధ్యమంటున్న రైతులు





**భద్రాద్రి కొత్తగూడెం,మార్చి 5 (వార్తాప్రభ) :** కొత్తగూడెం, ప్రస్తుత వ్యవసాయ రంగంలో మేలైన విత్తన ఎంపిక రైతు విజయాన్ని నిర్ణయిస్తోంది. ఈ క్రమంలోనే 'ఎల్టైడ్ ఏఆర్ 243' రకం మిర్చి విత్తనాలు సాగు చేసి రైతులు అద్భుతమైన దిగుబడులతో లాభాల బాటలో పయనిస్తున్నారు. నాణ్యమైన దిగుబడి, తెగుళ్లను తట్టుకునే శక్తి ఈ రకం ప్రత్యేకతగా నిలుస్తోంది. క్షేత్రస్థాయి పరిశీలనల ప్రకారం ఈ రకాన్ని సాగు చేస్తున్న రైతులు సగటున ఎకరానికి 20 నుండి 25 క్వింటాళ్ల వరకు దిగుబడిని సాధిస్తున్నారు. ఇతర సాధారణ రకాలతో పోలిస్తే ఇది అత్యుత్తమ ఫలితంగా చెప్పవచ్చు. క్వింటాకు సుమారు రూ. 19,000 ధర వస్తుండడంతో రైతు ఆశించిన స్థాయిలో భారీ ఆదాయాన్ని గడించగలుగుతున్నారు. ఈ రకం మొక్కలు వైరస్, వాతావరణ మార్పులను సమర్థవంతంగా తెగుళ్లను తట్టుకుంటాయి. కాయలు ఆకర్షణీయమైన రంగు, పొడవు, కారం కలిగి ఉండటంతో మార్కెట్‌లో వీటికి విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే తక్కువ ఖర్చుతోనే గరిష్ట లాభాలు పొందవచ్చని ఏఆర్ 243 రకం నిరూపించిందని వ్యవసాయ నిపుణులు, రైతులు అభిప్రాయపడుతున్నారు. అధిక దిగుబడి సాధించాలనుకునే మిర్చి రైతులకు 'ఎల్టైడ్ ఏఆర్ 243' ఒక గొప్ప వరమని సాగు చేస్తున్న రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# మైనారిటీ శాఖ మంత్రిని కలిసిన క్రిస్టియన్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు



**విజయవాడ,మార్చి 5 (వార్తాప్రభ) :** తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు మోసా అబ్రహాం బృందం రాష్ట్ర మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ ను కలిసి ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న క్రైస్తవ ప్రార్థన మందిరముల అనుమతుల విషయమై వినతి పత్రం అందజేశారు. నాలుగు నెలల గౌరవ వేతన బకాయిలు చెల్లించవలసిందిగా మనవి చేయడం జరిగింది. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులకు సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.మోజేష్ కుమార్, కోశాధికారి ఎస్. ప్రభాకర్, పెద్దాపురం ప్రెసిడెంట్ సురేష్ జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో ఎన్ఆర్ఈజీఎస్ సిసి రోడ్ల పనులపై ఎమ్మెల్యే సమీక్ష

● ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**ఎల్బీనగర్,మార్చి 5 (వార్తాప్రభ) :** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గురువారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా చేపట్టిన సిసి రోడ్ల పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. మార్చి నెలలోపు అన్ని పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో కల్వకుర్తి,వెల్దండ, చారకొండ మండలాల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, పంచాయతీరాజ్ శాఖకు చెందిన డిఇ, ఏఈలు, ఎంపీ ఓలు, ఏపిఎం, ఏపీవోలు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నేడు కౌతవరానికి వై.ఎస్.షర్మిల రాక....



**గుడ్లవల్లేరు,మార్చి 5 (వార్తాప్రభ) :** మండలంలోని కౌతవరం గాంధీ మండపం వద్దకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల శుక్రవారం ఉదయం ర్యాలీగా రానున్నారు. ఈ విషయాన్ని ఆ పార్టీ గుడివాడ నియోజకవర్గ ఇన్‌చార్జి మన్నం రాజశేఖర్ గురువారం విలేకరులకు తెలిపారు. స్థానిక రచ్చబండ వద్ద మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామి పథకంపై ఉపాధి కూలీలతో షర్మిల చర్చించనున్నారని ఆయన పేర్కొన్నారు.





దమ్మాయిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీ నుండి మేడ్చల్ ఏఎంసి డైరెక్టర్ మరియు బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఈగ శ్వేతా రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం కుమారుడు వివాహానికి తరలి వెళ్లిన తదితరులు.

-కీసర, దమ్మాయిగూడ, మార్చి 5 (వార్తాప్రభ) :

# మండల అభివృద్ధిలో సర్పంచ్ ల సహకారం మరువలేనిది-ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ

● పదవీకాలం ముగుస్తున్న వేళ ఎంపీటీసీలతో కలిసి సర్పంచ్ లను సన్మానించిన ఎంపీపీ












**జి.కొండూరు,మార్చి 5 (వార్తాప్రభ) :** ఏప్రిల్ 2, 2026 తో గ్రామ పంచాయతీ సర్పంచ్ ల పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా ఎంపీటీసీ సభ్యులు అధికారులతో కలిసి ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ సర్వసభ్య సమావేశానికి హాజరైన సర్పంచ్ లను గురు వారం ఘనంగా సన్మానించా రు.స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశపు హాలులో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సమావేశం గ్రామ సర్పంచ్ లకు ఆఖరిది కావడంతో ఐదేళ్లపాటు ప్రజలకు సర్పంచ్ లు అందించిన సేవలను కొనియాడుతూ వారిని ఎంపీపీ ఘనం గా సత్కరించారు.సర్పంచ్ లకు పుష్పగుచ్చాలు అందించి శాలువ కప్పి షీల్డ్ బహుకరించారు. సర్వసభ్య సమావేశానికి కొంతమంది సర్పంచ్ లు హాజరు కాలేదు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్, వైస్ ఎంపీపీ-1 ఈలప్రోలు తేజ శ్రీ, వైస్ ఎంపీపీ-2 పుప్పాల సుబ్బారావు,ఇంచార్జి తహశీల్దార్ విజయ్ కుమార్, కేడీసీసీ బ్యాంకు మాజీ డైరెక్టర్ వేములకొండ రాంబాబు,మాజీ ఎంపీటీసీ వేములకొండ సాంబశివరావు, ఎంపీటీసీ లు, వివిధ శాఖల అధికారులు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సరైన అవగాహనతోనే విపత్తులపై విజయం

● ఈ నెల 28వ తేదీ వరకు ఎన్‌డీఆర్ఎఫ్ ఫామెక్స్-2026

● కార్యక్రమాల సత్ఫలితాలపై సమన్వయ శాఖలు దృష్టిపెట్టండి ● ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,మార్చి 5 (వార్తాప్రభ) :** విపత్తులపై సరైన అవగాహన, ముందస్తు సన్నద్ధతతోనే వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనగలమని.. ఈ క్రమంలో సామాజిక చైతన్యం లక్ష్యంగా జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డీఆర్ఎఫ్) ఆధ్వర్యంలో జిల్లాలో ఫెమిలియరైజేషన్ ఎక్సర్‌సైజ్(ఫామెక్స్)-2026 కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గురువారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఎన్‌డీఆర్ఎఫ్ ఫామెక్స్-2026పై కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధ్యక్షతన సమన్వయ శాఖల జిల్లాస్థాయి అధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కొండపావులూరు ఎన్‌డీఆర్ఎఫ్ పదో బెటాలియన్ ఇన్‌స్పెక్టర్ భూపేంద్ర కుమార్ సారథ్యంలో బృంద సభ్యులు పాల్గొన్నారు. 3,31,618 హెక్టార్ల జిల్లా భౌగోళిక విస్తీర్ణంలో వరదలు వంటి విపత్తులు సంభవించేందుకు అవకాశమున్న ప్రాంతాలు, ఆయా ప్రాంతాల్లో సన్నద్ధత చర్యలు, జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక (డీడీఎంపీ)తో పాటు రెవెన్యూ, అగ్నిమాపక, పంచాయతీరాజ్, పోలీస్, రవాణా, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్, వ్యవసాయం తదితర సమన్వయ శాఖల భాగస్వామ్యం తదితరాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో ప్రజల్లో విపత్తులపై అవగాహన పెంపొందించేందుకు, ఎన్‌డీఆర్ఎఫ్ భాగస్వామ్యాన్ని వివరించేందుకు ఎన్‌డీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫామెక్స్ కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించడంలో కీలక భాగస్వాములు కావాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం జిల్లా వ్యాప్తంగా 15 రోజుల పాటు వరద ప్రభావిత ప్రాంతాలు, పాఠశాలలు, కళాశాలలు, వివిధ పరిశ్రమలతో పాటు నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ (ఎన్‌వైకేఎస్), ఆపద మిత్ర, ఎన్ఎస్ఎస్ తదితర వాలంటీర్లతో గౌరవ ప్రజాప్రతినిధుల సహకారంతో సామాజిక అవగాహన-సన్నద్ధతా కార్యక్రమాలు ఉంటాయని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

**ప్రజల్లో భద్రతా చైతన్యం లక్ష్యం: భూపేంద్ర కుమార్..** 20 సభ్యుల ఎన్‌డీఆర్ఎఫ్ బృందం ఆధ్వర్యంలో ఫామెక్స్ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో భద్రతా చైతన్యం పెరుగుతుందని.. తద్వారా విపత్తుల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టాలను గణనీయంగా తగ్గించగలమని ఎన్‌డీఆర్ఎఫ్ పదో బెటాలియన్ ఇన్‌స్పెక్టర్ భూపేంద్ర కుమార్ అన్నారు. విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రక్షణ చర్యలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా విపత్తు నిర్వహణ సామర్థ్య నిర్మాణంతో పాటు ప్రాథమిక చికిత్స, నేలకొరిగిన నిర్మాణాల్లో సెర్చ్, రసాయన, జీవ విపత్తులకు సంబంధించిన స్పందన, అగ్ని ప్రమాదాలు, తుపాన్లు, భూకంపాలు వంటివాటిపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. సమాజంలో విపత్తులపై ముందస్తు సన్నద్ధతను పెంపొందించడం, ప్రమాద సమయంలో ప్రజలు భయాందోళనలకు గురికాకుండా సమర్థంగా వ్యవహరించేలా చైతన్యం కల్పించడం అని భూపేంద్రకుమార్ వివరించారు. సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, ఎన్‌డీఆర్ఎఫ్ బృంద సభ్యులు కె.వెంకటేశ్వర్లు, ఎస్ఆర్‌కేజీ వెంకట్, ఐ.హరికృష్ణ, విజయవాడ ఆర్‌డీవో టి.వి.సతీష్, సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్‌లో హ్యాకథాన్ మేళా...






**గుడ్లవల్లేరు,మార్చి 5 (వార్తాప్రభ) :** మండల కేంద్రంలోని శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో ఆవిష్కార్ పేరిట గురువారం 24గంటల హ్యాకథాన్ మేళా ప్రారంభమైనది. ఆవిష్కార్ --2కే26 హ్యాకథాన్‌ను కళాశాల రెసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్, ఎస్.ఆర్.జి.ఈ.సి. టెక్ డాక్, ఇన్నోవేషన్ అండ్ ఇంక్యూబేషన్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో "ఆలోచనల నుండి అవధులు లేని పరిష్కారాల వరకు" అను నినాదంతో రెండు రోజుల పాటు ఈ హ్యాకథాన్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ తెలిపారు. ఈ హ్యాకథాన్ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విజయవాడ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఇంక్యూబేషన్ ప్రధాన అధికారి డాక్టర్ దోనేపూడి రవితేజ విచ్చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవితేజ మాట్లాడుతూ హ్యాకథాన్‌లు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను కనుగొనే సామర్థ్యాన్ని అభివృద్ధి చేస్తాయన్నారు. ప్రస్తుత కాలంలో సాంకేతికత ప్రతి రంగానికి కొత్త అవకాశాలను తీసుకొస్తుందన్నారు. సస్టైనబిలిటీ, అగ్రికల్చర్, హెల్త్ కేర్, గేమింగ్, ఫిన్ టెక్, ఆర్టిఫీషియల్ ఇంటిలిజన్స్, క్వాంటమ్ అప్లికేషన్స్ వంటి రంగాలలో ఇంజనీరింగ్ యువత సృజనాత్మక ఆలోచనలు సమాజానికి ఉపయోగపడే పరిష్కారాలను అందించగలమని అభిప్రాయపడ్డారు. ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడంలో ఇంజనీరింగ్ విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఈ పోటీల ద్వారా వచ్చిన ఆలోచనలు భవిష్యత్‌లో స్టార్టప్‌గా మారి సమాజానికి ఉపయోగపడే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు.

**విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకే...** ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకత, పరిశోధనాభిరుచి మరియు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించే ఉద్ద?దశ్యంతో ఆవిష్కార్ -- 2కే26 నిర్వహిస్తున్నామని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి సుమారు రూ.50వేలను నగదు బహుమతులుగా ఇవ్వనున్నట్లు తెలిపారు. సస్టైనబిలిటీ, అగ్రికల్చర్, హెల్త్ కేర్, గేమింగ్, ఫిన్ టెక్, ఆర్టిఫీషియల్ ఇంటిలిజన్స్, క్వాంటమ్ అప్లికేషన్స్ సంబంధిత అంశాలపై ఈ హ్యాకథాన్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. కళాశాల పి.జి.సి.ఆర్.డి డైరెక్టర్ , ఆవిష్కార్-- 2కే26 కన్వీనర్ డాక్టర్ జి వి ఎన్ ఆర్ వి ప్రసాద్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నలుమూలల నుండి ఉత్సాహవంతులైన సుమారు 487మంది విద్యార్థులు 126బృందాలుగా ఏర్పడ్డారని చెప్పారు. ఆయా కళాశాలల అధ్యాపక మెంటర్స్ సలహాలు, సూచనలతో సమస్యలను ప్రకటించబడి సంబంధిత యాప్, వెబ్ సైట్లు, ప్రాజెక్టు నమూనాలు తయారు చేసి, కోడింగ్ వ్రాస్తారన్నారు. హ్యాకథాన్ పోటీలకు ప్రవేశం పొందిన ప్రతి ఒక్కరూ విజేతలే అని ఆయన అన్నారు. న్యాయనిర్ణేతలు సంధించే ప్రశ్నలకు అనుగుణంగా తయారు చేసిన ఉత్తమ నమూనాలను ఎంపిక జెసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు కొన్ని ప్రత్యేక బహుమతులను అందజేస్తామన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ పి.సిద్దయ్య మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆలోచనలతో ముందుకు రావాలని, సమస్య సంక్లిష్టంగా ఉన్నపాటికి సరళమైన పరిష్కార మార్గాలు అన్వేషించి, సాంకేతికతను సమాజ అభివృద్ధికి వినియోగించాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన హ్యాకథాన్ లో విద్యార్థులు చురుకుగా పాల్గొని, ఆహ్లాదకర పోటీ వాతవరణంలో వారి సాంకేతిక నైపుణ్యానికి మెరుగులు దిద్దాడానికి నిమగ్నమైయ్యారు. ప్రత్యేకంగా కేటాయించిన ల్యాబ్ లో ఈ పోటీలను కోఆర్డినేటర్స్ డాక్టర్ టి శ్రీనివాస రావు, డాక్టర్ బి మహేష్ బాబు పర్యవేక్షణలో నిర్వహించారు. న్యాయనిర్ణేతలుగా డా కె రాజ శేఖర్, ప్రొఫెసర్, సి ఎస్ ఈ విభాగం, ఎస్.ఆర్.ఎం యూనివర్సిటీ, శ్రీ బాబు హరి కష్ణ లంక , సి ఈ ఒ , కె ఎల్ టెక్నాలజీ ఇంక్యూబేటర్స్ ఫౌండేషన్ ఉన్నారు. అతిధులకు యాజమాన్య సలహాదారు డా పి రవీంద్ర బాబు, డైరెక్టర్ పి. సిద్దయ్య , ప్రిన్సిపాల్ డా బుర్రా కరుణ కుమార్ జ్ఞాపికలను అందజేశారు. ఈ హ్యాకథాన్ మేళా మార్చి 6న కూడా కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో యాజమాన్య సలహాదారు డా పి రవీంద్ర బాబు, వైస్ ప్రిన్సిపాల్స్ డా పి కోదండ రామారావు ,డా ఎం.ఆర్.సిహెచ్. శాస్త్రి, అకడమిక్ అడ్వాన్స్ మెంట్ అండ్ స్ట్రెంగ్థనింగ్ డా ఎం.కామరాజు, వివిధ విభాగాధిపతులు, వివిధ కళాశాలల నుండి విచ్చేసిన అధ్యాపకులు, విద్యార్థులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. కళాశాల ఐ ఐ సి కోయార్డినేటర్ డా ఎం. మహేష్ బాబు వందన సమర్పణ చేశారు.

# తెలుగు తేజం మరిన్ని కీర్తి శిఖరాలు అధిరోహించాలి

● క్రీడాకారులకు ప్రభుత్వం అన్ని విధాలా చేయూత ● అర్జున అవార్డు గ్రహీత సాకేత్ మైనేనితో కలెక్టర్ లక్ష్మీశ



**విజయవాడ,మార్చి 5 (వార్తాప్రభ) :** అర్జున అవార్డు గ్రహీత సాకేత్ మైనేని టెన్నిస్ క్రీడా ప్రపంచంలో మరిన్ని కీర్తి శిఖరాలు అధిరోహించాలని.. క్రీడా ప్రతిభకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సాకేత్ మైనేనికి రాష్ట్ర ప్రభుత్వం డిప్యూటీ కలె క్టర్‌గా ఉద్యోగం కల్పిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. క్రీడల కోటాలో ఎన్టీఆర్ జిల్లాలో డైరెక్ట్ రిక్రూటీగా డిప్యూటీ కలెక్టర్‌గా ఆయన్ను నియమించింది. ఈ నేపథ్యంలో సాకేత్ జాయినింగ్ రిపోర్టు సమర్పించిన సందర్భంగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశను గురువారం కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ లక్ష్మీశ.. సాకేత్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సాకేత్.. ఏషియన్ గేమ్స్ సహా ప్రఖ్యాత అంతర్జాతీయ క్రీడా పోటీల్లో పతకాలు సాధించారని.. ఇదేవిధంగా ముంద డుగు వేసేందుకు ప్రభుత్వం చేయూతనం దిస్తోందని తెలిపారు. అంతర్జాతీయ సర్క్యూట్‌లో విజయాల పరంపరతో ఏటీపీ ర్యాంకింగ్ లో దూసుకెళ్లాలని.. భవిష్యత్తు క్రీడా పోటీల్లో మరిన్ని విజయాలు సొంతం చేసుకొని జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి పేరుప్రఖ్యాతలు తీసుకొస్తారని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో జిల్లా యంత్రాంగం ద్వారా అవసరమైన అన్ని సహాయసహకారాలు అందిస్తామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. వచ్చే వారంలో ఏటీపీ ఛాలెంజర్ టూర్ కు సంబంధించి ఐరోపా పర్యటనకు వెళ్తున్నట్లు సాకేత్ చెప్పగా కలెక్టర్ లక్ష్మీశ శుభాకాంక్షలు తెలిపారు.

# కష్టపడి పనిచేసే వారికి టిడిపిలో గుర్తింపు తధ్యం

● టిఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పాల మాధవ్ ● ఎంపీ కేశినేని శివనాథ్ క్యాంపు కార్యాలయంలో రెంటపల్లి శ్యామ్ కి సన్మానం ● ఇటీవల ఏపీ మినియం వేజేస్ అడ్వయిజరీ బోర్డు డైరెక్టర్ నియామకం



**విజయవాడ పశ్చిమ, మార్చి 5 (వార్తాప్రభ) :** కష్టపడి పనిచేసే వారికి తెలుగుదేశం పార్టీలో గుర్తింపు తథ్యం అని టిఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, విజయవాడ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు పాల మాధవ్ అన్నారు. టిడిపి అనుబంధ టిఎన్‌టీయూసీలో క్రియాశీలకంగా పనిచేస్తూ ఇటీవల ఏపీ మినియం వేజేస్ అడ్వయిజరీ బోర్డు డైరెక్టర్‌గా నియమితులైన రెంటపల్లి శ్యామ్‌కు టిఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.పశ్చిమ నియోజకర్గంలో ఉన్న విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాల మాధవ్ ముందుగా నూతనంగా రాష్ట్ర స్థాయిలో డైరెక్టర్‌గా నియమితులైన శ్యామ్‌ను సత్కరించి అభినందనలు తెలిపారు. కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు టిడిపి పార్టీలోనే సాధ్యమన్నారు. టిఎన్‌టీయూసీలో బాధ్యతాయుంతంగా పనిచేస్తూ కార్మికుల సంక్షేమం దిశగా కష్టపడి పనిచేసిన శ్యామ్‌కు పార్టీ నాయకత్వం పదవిని అప్పగించడం జరిగిందని వివరించారు.తనకు పదవి వచ్చేందుకు సహకరించిన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)కు, టీఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకత్వంకు శ్యామ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కొట్టేటి హనుమంతరావు, కామా దేవరాజ్, టీఎన్‌టీయూసీ పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షులు బాస్కర్, పశ్చిమ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పైడిమాల సుభాషిణి, విజయవాడ అర్బన్ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు జీవీ నరసింహారావు, విజయవాడ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మైలపల్లి రాజు, నాయకులు చిల్లా వెంకటేష్, పద్మ, రాజు, సీతారామయ్య, విజయ్ లతో పాట తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆశయంతో పనిచేస్తుంది : చలమలశెట్టి రమేష్ బాబు

-హనుమాన్ జంక్షన్ లో ముమ్మరంగా జరుగుతున్న సభ్యత్వ నమోదు



**హనుమాన్ జంక్షన్,మార్చి 5 (వార్తాప్రభ) :** ప్రజలకు సుపరిపాలన అందించడమే ప్రధాన ధ్యేయంగా జనసేన పార్టీ పనిచేస్తుందని గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు అన్నారు. హనుమాన్ జంక్షన్ లో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా చేపట్టారు ఈ సందర్భంగా చలమలశెట్టి మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలో వినూత్న పద్ధతిలో ప్రజలకు ఎనలేని సేవలు అందిస్తున్నారని అన్నారు. జనసేన పార్టీ మీద అభిమానంతో పార్టీ అందిస్తున్న సేవలకు గాను పెద్ద సంఖ్యలో మహిళలు మహిళలు సైతం నమోదు కార్యక్రమం చేయించుకుంటు న్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ తాడి రంగారావు. వడ్డి అశోక్, బండారు లక్ష్మీ ప్రసన్న, భార్గవ్ వడ్డి శేఖర్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు. హనుమాన్ జంక్షన్ హైటెక్ సిటీ కి చెందిన విమల్ టైలర్ తాడి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులశీదరికి జనసేన పార్టీ సభ్యత్వశీ నమోదు చేశారు.

# కన్నుల పండువగా తిరపతమ్మ రథోత్సవం..



**పెనుగంచిప్రోలు,మార్చి 5 (వార్తాప్రభ) :** శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ చిన్న తిరునాళ్ళ మహోత్సవాలల్లో రెండో రోజు గురువారం రదోత్సవం ఘనంగా నిర్వహించారు, ముందుగా ఆలయం లోని శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ స్వాముల ఉత్సవ విగ్రహాలకు ఆలయ ప్రధాన అర్చకులు మర్రే బోయిన గోపి బాబు ఆధ్వర్యంలో ఆలయ ఈ ఓ. బి. మహేశ్వర రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ చుంచు రమేష్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఊరేగింపుగా విగ్రహాలను బయటకు తీసుకు వచ్చి వివిధ రకాల పూలదండలతో అలంకరించారు. అనంతరం ఆచారం ప్రకారం స్థానిక రజకులు, శాలివాహనులు, ప్రత్యేక క్రతువులు నిర్వహించి రదోత్సవాన్నీ ప్రారంభించారు ఈ రదోత్సవ సందర్భంగా అడుగడుగునా మహిళా భక్తులు వార్లు పోస్తూ, కొబ్బరి కాయలు కొడుతూ, మొక్కు బడులు చెల్లించుకున్నారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నందిగామ డివిజన్ ఏ సి పి లలిత కుమారి ఆధ్వర్యంలో జగ్గయ్యపేట సిఐ వెంకటేశ్వరరావు పర్యవేక్షణ లో స్థానిక ఎస్ ఐ, అర్జున్ ప్రత్యేక బందోబస్త్ నిర్వహించారు.

# టిడిపి యువ నాయకుడు ఏ శివ బాజీ జన్మదిన వేడుకలు



**విస్సన్నపేట,మార్చి 5 (వార్తాప్రభ) :** స్థానిక మండల టిడిపి కార్యాలయంలో టిడిపి యువ నాయకుడు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అనుమోలు శివ బాజీ జన్మదినోత్సవ ఉత్సవ మహోత్సవ సంబరాలను మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కుక్కడపు వెంకట నాగేశ్వరరావు, సహకార సంఘ అధ్యక్షులు కంభంపాటి బద్రీనాథ్, పట్టణ పార్టీ అధ్యక్షులు కొంగల శ్రీనివాసరావు, వడ్లమూడి చంటి, తుమ్మలపల్లి అనిల్, నెక్కలపు శ్రీనివాసరావు నాని (బద్దె ) దొనక్క సత్యనారాయణ ఏ మల్లికార్జున రావు, పల్లెపాం రాంబాబు, జిల్లా ఎస్టీ నాయకులు రాంబాబు, అశోక్ టైటాన్స్ దాయక వెంకటనారాయణ, కేజీ స్వామి రామకృష్ణ కూటమి పార్టీల సభ్యులు పాల్గొన్నారు.

# 45వ డివిజన్ రోటరీ నగర్ లో కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన సుజనా చౌదరి




**విజయవాడ పశ్చిమ,మార్చి 5 (వార్తాప్రభ) :** స్థానిక 45 వ డివిజన్ రోటరీ నగర్ లో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు వై.సుజనా చౌదరి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ ప్రజలకు ఉపయోగపడేలా నిర్మించడం జరిగిందన్నారు. కమ్యూనిటీ హాల్ పైన మరో అంతస్తు వేసేలా నగరపాలక సంస్థ కమిషనర్ తో మాట్లాడుతానని చెప్పారు. స్థానిక 45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య మాట్లాడుతూ స్థానిక ప్రజల సౌకర్యార్థం ఈ కమ్యూనిటీ హాల్ నిర్మించడం జరిగిందన్నారు. దీనిపై మరో అంతస్తు వేస్తే మరింత ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టికి తీసుకు వచ్చినట్లు చెప్పారు. స్థానిక తెలుగుదేశం నాయకులు మైలవరపు కృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం కమ్యూనిటీ హాల్ నిర్మించిన స్థలాన్ని ఖబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నించారని, అయితే మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్ సహకారంతో ఆ ప్రయత్నాలను తాము అడ్డుకోవడం జరిగిందన్నారు. ఇక్కడి పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా కమ్యూనిటీ హాల్ నిర్మాణం జరిగిందని, దీనిపై మరో అంతస్తు వేస్తే ప్రజలకు మరింత ఉపయోగకరంగా ఉంటుందని ఆయన ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్, తెలుగుదేశం మైనార్టీ నాయకులు కే. నాగుల్ మీరా, డాక్టర్ రత్నమాచారి, కార్పొరేటర్లు బుల్లా విజయ్ కుమార్, మరుపిళ్ళ రాజేష్, జనసేన 45 డివిజన్ అధ్యక్షురాలు బొమ్ము గోవింద లక్ష్మి, ఉపాధ్యక్షుడు ముత్తంశెట్టి దుర్గా కిషోర్ తదితరులుపాల్గొన్నారు.

# బాణసంచా పేలుళ్ల ఘటనల్లో నిర్వాహకుల ఆస్తులు జప్తు చేస్తాం

## -శాసనసభలో హోంమంత్రి వంగలపూడి అనిత



**అమరావతి,మార్చి 5 (వార్తాప్రభ) :** బాణసంచా పేలుళ్ల ప్రమాదంలో నిర్వాహకుల ఆస్తులు జప్తు చేసి వాటిని బాధితులకు అందజేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టంచేశారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన బాణసంచా పేలుళ్ల ప్రమాదాల నేపథ్యంలో ప్రభుత్వం ఈ విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని ఆమె పేర్కొన్నారు. శాసనసభలో ఏపీ అగ్నిమాపక సేవల చట్టం సవరణ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు, సభ ఆమోదించాక ఆమె మాట్లాడారు. అగ్ని ప్రమాద నివారణ చర్యలకు సంబంధించి చట్టంలో మార్పులు చేస్తున్నాం. ఆధునిక భవన నిర్మాణాలు, బహుళ అంతస్తులు పెరగడంతో చట్టంలో మార్పులు అనివార్యమయ్యాయి. నిబంధనలు అతిక్రమిస్తే భవన ప్రాంగణాన్ని సీజ్ చేసి చర్యలు తీసుకుంటాం అని హోంమంత్రి హెచ్చరించారు.

# చల్లంరాజు సత్రం ను అభివృద్ధి పరుస్తాం

## -ట్రై సైకిల్స్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ,మార్చి 5 (వార్తాప్రభ) :** మహిళలకు మరింత ఉపయోగ పడేలా చల్లంరాజు వెంకట శేషయ్య ధర్మ సత్రం ను అభివృద్ధి చేస్తామని పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి అన్నారు. గురువారం సాయంత్రం సత్రం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమంలో ఎమ్మెల్యే సుజనా పాల్గొన్నారు. మహిళలకు కుట్టు మెషీన్లు, వికలాంగులకు ట్రై సైకిళ్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అంద చేశారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి మాట్లాడుతూ ఆరోజుల్లోనే దీర్ఘ ఆలోచన చేసి దాతలు ఈ సత్రం ను ఇవ్వడం ముదావహమన్నారు. సమాజానికి ఉపయోగపడే పనులు చేసే ఇలాటి పుణ్య మూర్తులను మనం స్మరించుకోవాలన్నారు. దాతల ఆశయం మేరకు మహిళలకు వివిధ కార్యక్రమాలకు ఉపయోగపడేలా ఈ సత్రం ను అభివృద్ధి చేయవచ్చని చెప్పారు. ఈ సత్రం పేరున ఉన్న సొమ్ము తో పాటు ప్రభుత్వ పరంగా కూడా సహకారం అందేలా చూసి మరింత విస్తృత పరిచేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే సుజనా చౌదరి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నూర్ భాష కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా , చల్లం రాజు వారి సత్రం చైర్మన్ ముదిగొండ శివ, కార్పొరేటర్లు ఉమ్మడి చంటి, మరుపిళ్ళ రాజేష్, టీడీపీ నాయకులు అబ్దుల్ ఖాదర్, టీడీపీ నాయకులు బొమ్మసాని సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 15న శాసనసభ్యులు నవీన్ కుమార్ యాదవ్ కు పౌర సన్మానం

- ఏపీ యాదవ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు
- వేదికగా తుమ్మలపల్లి కళాక్షేత్రం



**పెడన,మార్చి 5 (వార్తాప్రభ) :** ఈనెల 15వ తేదీ ఆదివారం నాడు జూబ్లీహిల్స్ శాసనసభ్యులు యదు వంశ ముద్దుబిడ్డ వల్లాల నవీన్ కుమార్ యాదవ్ ను ఏపీ ఐక్య వేదిక ఆధ్వర్యంలోఘనంగా సత్కరించనున్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఈ సన్మానం జరగనుంది. ఏపీ యాదవ సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సామాజిక వర్గానికి చెందిన అతిరథ మహారథులు వివిధ హోదాలలో ఉన్న ప్రజాప్రతినిధులు పాల్గొంటున్నారని ఐక్య వేదిక ప్రతినిధి బొడ్డు. రమేష్ యాదవ్ తెలిపారు. ఉదయం 9:30 గంటలకు గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి విజయవాడ కళాక్షేత్రం వరకు భారీ ఊరేగింపు నిర్వహించనున్నట్లు రమేష్ తెలిపారు. ఈ ఊరేగింపులో యాదవ సామాజిక వర్గాన్ని చెందిన అన్ని వర్గాల వారు పాల్గొనాలని కోరారు.

# పెడనలో విజ్ఞాన శాస్త్ర ప్రతిభా పోటీలు



**పెడన,మార్చి 5 (వార్తాప్రభ) :** జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని ఫిబ్రవరి 28వ తేదీ నుంచి మార్చ్ 6వ తేదీ వరకు విజ్ఞాన వారోత్సవాలను నిర్వహించవలసిందిగా రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు మండల స్థాయి విజ్ఞాన శాస్త్ర ప్రతిభ పోటీలు స్థానిక పెడన మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం లో గురువారం నిర్వహించారు.ఇందులో భాగంగా 3- 5 వ తరగతి విద్యార్థులను జూనియర్స్ గానూ 6 - 8 వ తరగతి విద్యార్థులను సీనియర్స్ గానూ పరిగణిస్తూ, "విమెన్ ఇన్ సైన్స్ కాటలిసింగ్ వికజిట్ భారత్ అభివృద్ధి చెందుతున్న భారత దేశంలో శాస్త్ర సాంకేతిక లో మహిళల కీలక పాత్ర వంటి అంశం పై పోస్టర్ ప్రెజెంటేషన్ క్విజ్ డిబేటింగ్ వక్తృత్వం ఫాన్సీ డ్రెస్ మరియు సైన్స్ సెమినార్ అనే అంశాలపై విద్యార్థులకు ప్రతిభా పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులకు నిర్వహించిన సైన్స్ సెమినార్ లో కె అమోస్ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు నందమూరు ప్రథమ స్థానంలో నిలిచినట్లు మండల విద్యాశాఖ అధికారి 2 హరనాథ్ తెలిపారు. సైన్సు ఉపాధ్యాయులు వర్ధన్ కె విజయలక్ష్మి తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బంటుమిల్లి లో విజ్ఞాన వారోత్సవాలు..



**కృత్తివెన్ను,మార్చి 5 (వార్తాప్రభ) :** జాతీయ సైన్సు దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గత నెల 28వ తేదీ నుండి ఈ నెల 6 తేదీ వరకు నిర్వహిస్తున్న విజ్ఞాన వారోత్సవాలు లో భాగంగా ఈరోజు బంటుమిల్లి ఎం ఆర్ సి నందు వివిధ అంశాలలో పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో మండలంలోని ఉన్నత ప్రాథమికోన్నత మరియు ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు పాల్గొనడం జరిగినది. వివిధ పోటీలలో విజేతలైన వారి వివరాలు పోస్టర్ ప్రజెంటేషన్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మలపరాజు గూడెం విద్యార్థిని కొల్లా జీవన, డిబేట్ పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెందుర్రు విద్యార్థిని మారుబోయిన హర్షిణి, సైన్స్ సెమినార్ విభాగంలో కంచడం ఉన్నత పాఠశాల విద్యార్థిని కుమారి జి లావణ్య, క్విజ్ కాంపిటీషన్లో మలపరాజు గూడెం ఉన్నత పాఠశాలకు చెందిన గ్రెప్సీపా,నాగదివ్య మరియు ప్రసీద బృందం, జూనియర్స్ ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అర్తమూరుకు చెందిన చలపాటి దేవిక, సీనియర్స్ ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్లో మల్లంపూడి ఉన్నత పాఠశాలకు చెందిన తిరుమాని నవ్య మరియు టీచర్స్ సెమినార్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బంటుమిల్లికి చెందిన బయాలజీ టీచర్ కె ఎం ప్రియదర్శిని విజేతలుగా నిలిచారు. వీరందరూ ఈనెల ఏడవ తేదీన మచిలీపట్నంలోని మున్సిపల్ పార్కు హైస్కూల్లో జరిగే జిల్లాస్థాయి పోటీలలో పాల్గొనుటకు ఎంపికైనట్లు మండల సైన్సు అధికారి జె టి కె ప్రసాద్ ప్రకటించారు. విజేతలకు అభినందిస్తూ మండల విద్యాశాఖాధికారి ఏ. వెంకటేశ్వరరావు బహుమతులు అందజేశారు.

# మిషన్ శక్తి పై మహిళలకు రాజుపేటలో అవగాహన



**మచిలీపట్నం,మార్చి 5 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నా మిషన్ శక్తిపై గురువారం నాడు మహిళలకు రాజుపేట లో అవగాహన కార్యక్రమం జరిగింది. సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ఐసిడిఎస్) ఆధ్వర్యంలో ఈనెల రెండు నుంచి 20 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ప్రస్తుత సమాజం డిజిటల్ ప్రపంచంతో అను-సంధానమైందని సూపర్వైజర్ ఎ లక్ష్మీ అన్నారు. ఆన్లైన్ మోసాల గురించి కూడా ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. సేఫ్ మదర్ హుడ్ ఆరోగ్య సమస్యల పై అవగాహన తదితర అంశాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఉషశ్రీ మల్లేశ్వరి రజిని సువర్చల లతో పాటు గర్భిణీలు బాలింతలు కూడా పాల్గొన్నారు

# ఆర్మీ డెంటల్ కాలేజీ సమీపంలో.... ఘోర ప్రమాదం

## నిర్లక్ష్యపు కారు డ్రైవింగ్ కారణంగా... ద్విచక్ర వాహనదారులకు తీవ్ర గాయాలు.



**జవహర్ నగర్,మార్చి 5 (వార్తాప్రభ) :** జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్మీ డెంటల్ కాలేజీ సమీపంలో గురువారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఎస్హెచ్ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం, జవహర్ నగర్ లోని శాంతినగర్ వాసి అజయ్ తను స్నేహితుడు ఎరుమాండ్లతో కలిసి తన ద్విచక్ర వాహనం పల్సర్ పై చెన్నాపురం చౌరస్తా నుండి ఆర్మీ డెంటల్ కాలేజీ వైపు వెళ్తుండగా ఆర్మీ డెంటల్ కాలేజీ సమీపంలో ఎదురుగా వచ్చిన టాటా నెక్సన్ కారు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా వేగంగా నడుపుతూ పల్సర్ బైక్ ను ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో అజయ్ కి, ఎరుమాండ్లకు తీవ్ర గాయాలవ్వగా, కారు పల్సర్ బండిని ఢీకొట్టడం వల్ల పల్సర్ బండి తనకుఎదురుగా వస్తున్న స్కూటీ కూడ ఢీకొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న వారికి కూడా గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం అజయ్, ఎరుమాండ్లను గాంధీ హాస్పిటల్ కు తరలించామని, బాధితులకు చికిత్స జరుగుతుందని, పోలీసులు తెలిపారు. అజయ్ తల్లి రాజమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు యాక్సిడెంట్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



**పెడన,మార్చి 5 (వార్తాప్రభ) :** సూపర్ నేరాలు గురించి విద్యార్థులు అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు అన్నారు. ఈ తరహా నేరాలు మోసాలు గురించి మేకవానిపాలెం గ్రామంలోని నేషియా హైస్కూల్లో గురువారం నాడు అవగాహన సదస్సు నిర్వహించారు. చదువుతోపాటు ఇతర అంశాల్లో కూడా విద్యార్థులు పరిణతి చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బందరు ఏఎస్ఐ శేషగిరిరావు సమగ్ర శిశు అభివృద్ధి పథకం( ఐసిడిఎస్) సూపర్వైజర్ విజయ కుమారి అంగన్వాడీ కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా కిడ్స్ ఎస్.ఎల్.సి.పార్టీ





**గన్నవరం,మార్చి 5 (వార్తాప్రభ) :** స్థానిక విద్యానగర్ లోని నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు గురువారం ఈ కిడ్స్ ఎస్.ఎల్. సి.ప్రోగ్రామ్ ఘనంగా జరిగింది. విద్యార్థులకు చదువుతో పాటుగా వారిలో ఉన్న సృజనాత్మకతను పెంపొందించేలా ఈ యొక్క ఎస్. ఎల్. సి ప్రోగ్రాం రూపొందించబడింది. విద్యార్థులకు చదువుతోపాటుగా వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే ఉద్దేశంతో ఎస్.ఎల్.సి. ప్రోగ్రాం రూపొందించబడింది. పాఠశాలలో నేర్చుకున్న అంశాలనే కాకుండా నారాయణ సిస్టం ద్వారా లెర్న్ కిడ్స్ ప్రోగ్రామ్స్ ద్వారా విద్యార్థులు నేర్చుకున్న అంశాలను ప్రయోగాత్మకంగా ప్రదర్శించారు. విద్యార్థులను ఇంత ఉన్నతంగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ మస్తాన్ భాషా అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల్లో ఉన్నటువంటి నైపుణ్యతను వారు చెప్పే విధానాల్ని చూసి ఎంతో ఆనందించారు. తమ పిల్లల్ని ఇంతగా తీర్చి దిద్దిన టీచర్స్ ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ఏజీఎం సత్తి రెడ్డి, ఈ కిడ్స్ ఆర్డడి మారియా, ఈ కిడ్స్ కోఆర్డినేటర్ ప్రతిభా, ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపల్ అనూష, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


## గ్రామ పంచాయితీ కార్యాలయం - బోళ్ళపాడు
## ఉయ్యూరు మండలం
## టెండరు ప్రకటన

**రె.క.నెం.03/2026** **తేదీ : 05.03.2026**

కృష్ణాజిల్లా, ఉయ్యూరు మండలం, బోళ్ళపాడు గ్రామపంచాయితీ ఈ దిగువ తెలిపిన షెడ్యూల్డ్ దాఖలా పనులు చేయుటకు రోజువారీ వేతనంపై కాంట్రాక్టు పద్ధతిపై ది. 01-04-2026 నుండి 31-03-2027 వరకు చేయుటకు అర్హులైన వారి నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లను ది.20-03-2026వ తేది మధ్యాహ్నం 2-00 గం.ల వరకు గ్రామపంచాయితీ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. టెండర్లు నిర్ణీత ధరావత్తు చెల్లించి రశీదును టెండరుకు జతపర్చవలెను. వచ్చిన టెండర్లను అదేరోజు మధ్యాహ్నం 3-30 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. ఇతర వివరాలు గ్రామపంచాయితీ కార్యాలయం పనిచేయు వేళ్ళల్లో తెలుసుకోనవచ్చును.

| వ.నెం | పని వివరము | చెల్లించాల్సిన డిపాజిట్ |
|---|---|---|
| 1) | బోళ్ళపాడుగ్రామపంచాయితీ రక్షిత మంచినీటి పథకం మోటార్లు ఆపరేటర్ ఒక వ్యక్తి సేవలు (1) | రూ. 500/- |
| 2) | బోళ్ళపాడు గ్రామపంచాయితీ ఏరియాలో వీది లైట్లు రిపేరు చేయుటకు ఎలక్ట్రిషియన్ ఒక వ్యక్తి సేవలు (1) | రూ. 500/- |
| 3) | బోళ్ళపాడు గ్రామపంచాయితీ ఏరియాలో పారిశుద్ధ్య పనులు చేయుటకు క్లాప్‌మిత్రా ఒక ముగ్గురు సేవలు (3) | రూ. 500/- |
| 4) | బోళ్ళపాడు గ్రామపంచాయితీ ఆఫీసు స్వీపర్లు ఒక ఇద్దరు సేవలు (2) | రూ. 500/- |

**నోట్:**
1) సదరు టెండరు విషయంలో గతం లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామ పంచాయితీ నిధుల నిల్వలను బట్టి వెతనములు చెల్లించబడును.

**సం/- దోనేపూడి భాగ్యలక్ష్మి**
**పంచాయితీ కార్యదర్శి**
**గ్రామపంచాయితీ - బోళ్ళపాడు**

## గ్రామ పంచాయతీ కార్యాలయం, పోసినవారిపాలెం
## టెండరు ప్రకటన

**ఆర్.ఓ.సి.నెం.నిల్/2026** **తేది : 5-03-2026**

కృష్ణాజిల్లా, గుడూరు మండలం, పోసినవారిపాలెం గ్రామ పంచాయతీలో ఒక సంవత్సర కాలం 2026-27 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2026 నుండి 31.03.2027 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది.20.03.2026 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | స్వీపర్‌గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 2) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 3) | ట్యాంకు ఆపరేటర్ నిర్వహణ కోసం ఒక వ్యక్తి సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |

పంచాయితీ కార్యదర్శి గారి నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

**సం/- పిండి రమాదేవి**
**సర్పంచ్**
**పోసినవారిపాలెం గ్రామ పంచాయితీ**

**సం/- వి. ఉమాదేవి**
**కార్యదర్శి**
**పోసినవారిపాలెం గ్రామ పంచాయితీ**

## గ్రామ పంచాయితీ కార్యాలయం, జక్కంచర్ల
## టెండరు ప్రకటన

**ఆర్.ఓ.సి.నెం.3/2026** **తేది.05.03.2026.**

కృష్ణాజిల్లా, గూడూరు మండలం, జక్కంచర్ల గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2026-27 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2026 నుండి 31.03.2027 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది.17.03.2026 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తీ సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 2) | స్వీపర్‌గా పనిచేయుటకు ఒక వ్యక్తీ సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

**సం/- ఆత్మూరి వెంకటరమణ**
**సర్పంచ్**
**జక్కంచర్ల గ్రామ పంచాయితీ**

**సం/- మావులూరి రాఘవమ్మ**
**సెక్రటరీ**
**జక్కంచర్ల గ్రామ పంచాయితీ**

## గ్రామ పంచాయితీ కార్యాలయం, ఐదుగుళ్ళపల్లి
## టెండరు ప్రకటన

**ఆర్.ఓ.సి.నెం. /2026** **తేది : 05-03-2026**

కృష్ణాజిల్లా, గూడూరు మండలం, ఐదుగుళ్ళపల్లి గ్రామ పంచాయితీలో ది.01-04-2026 నుండి 31-03-2027 వరకు సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది:12-03-2026 వ తేదీ గురువారం ఉదయం గం॥ 11.00 నుండి 2.00 గం॥ వరకు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 2.30 గం॥లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయము పని చేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | మంచినీటి సరఫరా నిర్వహణా పనులు ఒకరు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- లేదా హామీ పత్రము |
| 2) | వీధి దీపముల నిర్వహణా పనులు ఒకరు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- లేదా హామీ పత్రము |

నోట్ :-
1. గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి వేతనములు చెల్లింపులు జరుపబడును.

**సం/- గోవాడ ప్రేమ్ కుమార్**
**సర్పంచ్**
**ఐదుగుళ్ళపల్లి గ్రామ పంచాయితీ**

**సం/- కందుల రామారావు**
**కార్యదర్శి**
**ఐదుగుళ్ళపల్లి గ్రామ పంచాయితీ**

## గ్రామ పంచాయితీ కార్యాలయం, రామన్నపేట
## టెండరు ప్రకటన

**ఆర్.ఓ.సి.నెం. /2026** **తేది : 05-03-2026**

కృష్ణాజిల్లా, గూడూరు మండలం, రామన్నపేట గ్రామ పంచాయితీలో ది.01-04-2026 నుండి 31-03-2027 వరకు సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది:12-03-2026 వ తేదీ గురువారం ఉదయం గం॥ 11.00 నుండి 2.00 గం॥ వరకు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 2.30 గం॥లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయము పని చేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తీ సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 2) | ట్యాంకు ఆపరేటర్ నిర్వహణ కోసం ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి వేతనములు చెల్లింపులు జరుపబడును.

**సం/- మురాల కవిత**
**సర్పంచ్**
**రామన్నపేట గ్రామ పంచాయితీ**

**సం/- నక్కిన రుద్రవేణి**
**కార్యదర్శి**
**రామన్నపేట గ్రామ పంచాయితీ**


Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188